స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 48 | మంగళవారం, 7 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 48 | TUESDAY, JULY 7, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ నేటితో పూర్తి కావాలి

- పట్టణ ప్రాంతం కలెక్టర్లు దీనిపై శ్రద్ధవహించాలి
- బిఎల్‌వోలు సక్రమంగా పనిచేసేలా చూడాలి
- కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

2

# పర్యాటక రంగానికి అంతర్జాతీయ శోభ

## రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక కేంద్రాల అభివృద్ధికి సీఎం ఆదేశాలు

- తారామతి బారాదరి, దుర్గం చెరువును అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సూచన
- వికారాబాద్‌ను టూరిజం హబ్‌గా అభివృద్ధి.. వీరభద్రస్వామి ఆలయానికి యాదాద్రి తరహాలో ప్రత్యేక కమిటీ
- ఎకో టూరిజం, అర్బన్ ఫారెస్ట్‌ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్
- డిసెంబరు గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించాలని ఆదేశం

హైదరాబాద్ జూలై 6 ( వార్తా వేదిక సూర్య )



రాష్ట్రాన్ని దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యాటక శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, పర్యాటక రంగ అభివృద్ధికి కీలక ఆదేశాలు జారీ చేశారు. పర్యాటక రంగాన్ని ఉపాధి, పెట్టుబడులు, ఆర్థికాభివృద్ధికి ప్రధాన వేదికగా మలచాలని అధికారులకు స్పష్టం చేశారు. సమీక్షలో సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీధర్, పర్యాటక శాఖ కార్యదర్శి వాణి ప్రసాద్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ గౌతమి తదితరులు పాల్గొన్నారు. తారామతి బారాదరిని అత్యాధునిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, దుర్గం చెరువును పూర్తి స్థాయి అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. మంజీరా, దిల్‌కుషా అతిథి గృహాలను ఆధునీకరించి పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, అక్కడి వీరభద్రస్వామి దేవాలయాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి మిగతా 2లో..



# భారత్ యాక్ట్ ఈస్ట్ విధానం మరింత బలోపేతం

- ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో పర్యటనకు ప్రధాని మోదీ
- గగనతలంలో ఎస్కార్ట్‌గా యుద్ధ విమానాలు
- ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా అధ్యక్షుడు
- 8, 9 తేదీల్లో ఆస్ట్రేలియా, 10,11 తేదీల్లో న్యూజిలాండ్‌లో పర్యటన

న్యూఢిల్లీ, జులై 6: ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. 6 నుంచి 11వరకు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనతో భారత్ యాక్ట్ ఈస్ట్ విధానం, మహాసాగర్ విజన్‌తో పాటు స్వేచ్ఛాయుత, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంతానికి భారత్ కట్టుబాటును మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. తన పర్యటనకు ముందు ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జులై 6 నుంచి 8వరకు అక్కడ పర్యటించనున్నారు. 2018లో తన తొలి ఇండోనేషియా పర్యటన సందర్భంగా ఇరు దేశాలు మిగతా 2లో..



## కాళేశ్వరంను కూలేశ్వరం చేసిందెవరు?

- లక్ష కోట్లు పెట్టి ప్రజల సొమ్ము దుబారా చేశారు
- కాళేశ్వరంపై కెటిఆర్ డ్రామాలు కట్టిపెడితే మంచిది
- బిఆరఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క

2 లో..

# కెసిఆర్ అసెంబ్లీకి రావాలి.. కాళేశ్వరంపై వివరణ ఇవ్వాలి

- ఆయన తేదీ చెబితే ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి ఏర్పాట్లు చేస్తాం
- కాళేశ్వరం అవినీతి, ఇందిరమ్మ ఇండ్లపై ప్రజల ముందే చర్చిద్దాం
- రూ.లక్ష కోట్లు ఎలా? ఎందుకు ఖర్చు పెట్టారో చెప్పాలి
- కెసిఆర్‌కు సవాల్ చేసిన మంత్రి పొంగులేటి
- సిద్దిపేటలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి



సిద్దిపేట, జూలై 6 (వార్తా వేదిక సూర్య):

గత బీఆరఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి లక్షల కోట్ల రూపాయల నిధులు వెచ్చిందని కానీ, పేదవాడికి ఒక సొంత ఇల్లు కట్టించి ఇవ్వడానికి మాత్రం వారికి మనసు రాలేదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది వాళ్లే, దాన్ని ఓపెన్ చేసింది వాళ్లే, చివరకు అది కూలిపోయింది కూడా వాళ్ల హయాంలోనేనని మంత్రి గుర్తుచేశారు. ఇప్పుడు వాళ్లే కాళేశ్వరం దగ్గరకు పోయి తామేదో చేశామంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సిద్దిపేట జిల్లా ములుగులో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లపట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ మిగతా 2లో..





## రైతు భరోసా రికార్డు

- సహకార సంఘాల బలోపేతానికి మరో అడుగు
- ఆరు రోజుల్లో 68.37 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,490.72 కోట్లు జమ
- మరో ఏడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రత్యామ్నాయ కమిటీల నియామకం

2 లో..



2 లో..

# జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

- కార్మికుల భద్రతకు ఎలాంటి రాజీ లేదు
- ప్రాజెక్టు పూర్తితో 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు
- 618 ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు తాగునీటి సరఫరా
- టన్నెల్, రిజర్వాయర్లు, కాలువల పనులు సమాంతరంగా పూర్తి
- నిధులు, భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా ఆమోదాలను వేగవంతం చేయాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

# గిరిజన ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు

- పబ్లిక్ గ్రీవెన్స్ సమస్యలు తక్షణం పరిష్కరించాలి
- అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు

అమరావతి, జూలై 6 (వార్తా వేదిక సూర్య):

గిరిజన ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గిరిజనులకు నాణ్యమైన భోజనం అందించాలన్నదే లక్ష్యమని అన్నారు. పీజీఆరఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని వ్యాఖ్యానించారు. పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో జీరో వేస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ నుంచి వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా 2లో..





# లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

- దేశంలోనే తొలి ఆంకాలజీ తయారీ కేంద్రం ప్రారంభం
- జహీరాబాద్ నిమ్జ్‌ను మోడల్ తయారీ జోన్‌గా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్, జూలై 6 (వార్తా వేదిక సూర్య):

తెలంగాణను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పరిశోధన, సాంకేతికత, కృత్రిమ మేధ, అధునాతన తయారీ, నైపుణ్యాభివృద్ధిని సమన్వయం చేస్తూ ఆరోగ్య రంగంలో భవిష్యత్ సవాళ్లను మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
7 జులై, 2026
సంపుటి: 2 | సంచిక: 48
Follow:

## ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ నేటితో పూర్తి కావాలి

హైదరాబాద్, జూలై6 (వార్త వేదిక సూర్య):

ఈ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నాటికి ఎట్టి పరిస్థితులలో పూర్తి చేయాలని కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలతో పాటు పట్టణ ప్రాంతం కలెక్టర్లు దీనిపై శ్రద్ధవహించి వందశాతం ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ అయ్యేలా చూడాలన్నారు. అదనపు సిఇఒ వాసం వెంకటేశ్వర్లుతో కలిసి సోమవారం ఎసఐఆర్ ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమ పురోగతిపై కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో సూపర్ వైజర్ల ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఎక్కడైతే బిఎలఒలు బలహీనంగా ఉన్నారో వారిని గుర్తించి ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో వారికి సూపర్ వైజర్లు సహకరించాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో స్థానికంగా వాలంటీర్లను గుర్తించి వారి ద్వారా పూరించేందుకు ఓటర్లకు సహకరించాలని సూచించారు. సంబంధిత సూపర్ వైజర్ల ఫోన్ నెంబర్లను విడియా ద్వారా తెలియజేయాలని కలెక్టర్లను ఆదేశించారు. హైదరబాద్లో ఇప్పటికే ప్రారంభమైన 16 హెల్ప్ డెస్క్ లతో పాటు అవసరమైన చోట అదనంగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్లను సిఇఒ ఆదేశించారు. పూర్తయిన ఎన్యూమరేషన్ ఫారాలలో సదరు ఓటరు, బిఎలఒ సంతకాలు ఉండేలా చూడాలని దీంతో పాటు ఫోటోలు ఉండేలా చూడాలని సిఇఒ ఆదేశించారు. ఇఆరఒలు, ఎఇఆరఒలు విస్తృతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలకు సంబంధించి డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను కూడా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వివిధ పోలింగ్ కేంద్రాలలో కాకుండా ఒకే పోలింగ్ కేంద్రంలో వారి పేర్లు ఉండేవిధంగా చూడాలన్నారు. ఆన్ లైన్ ద్వారా వచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను కూడా బిఎల్ఒలు సరిచూసుకోవాలని, ఎన్యూమరేషన్ ఫారాలను నింపడంలో మరోసారి బిఎలఒలకు, సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లను సిఇఒ ఆదేశించారు. బిఎలఒలు తప్పనిసరిగా రాజకీయ పార్టీలతో సమావేశాలు జరిగేవిధంగా చూడాలని, సర్ ప్రక్రియపై వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సిఇఒ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ ఎన్నికల అధికారి చారి, డిప్యూటీ కలెక్టర్ చెన్నయ్య, చిరంజీవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భారత్ యాక్ట్ ఈస్ట్ విధానం మరింత బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకున్నా యని మోదీ గుర్తుచేశారు. అనంతరం 2025 గణతంత్ర దినో త్సవ వేడు కలకు ముఖ్య అతిథిగా ప్రబోవో భారత్కు రావడం రెండు దేశాల సంబంధాలకు కొత్త ఊపునిచ్చిందన్నారు. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, ఆర్థిక, సాంస్కృ తిక సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చ లు జరగనున్నాయి. అలాగే ఇండోనేషియాలోని ప్రవాస భార తీయులతో మోదీ సమావేశం కానున్నారు. యోగ్యకర్త లోని ప్రసిద్ధ ప్రంబనన్ ఆలయ సముదాయా న్ని అధ్యక్షుడు ప్రబోవో తో కలిసి సందర్శించ నున్నారు. ఇండోనేషియా పర్యటన అనంతరం ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఆ దేశానికి వెళ్లనున్నారు. జులై 8,9 తేదీల్లో అక్కడ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలి యా ప్రధాని ఆంథోనీ అల్బనీస్తో సమావేశమై రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యాల మార్పిడి, ప్రజల మధ్య సంబంధాలపై చర్చించనున్నారు. అలా గే అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, కీల క టెక్నాలజీలు, క్రీడలు, క్రీడా శాస్త్రం వంటి రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించే అం శాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. మెల్బోర్న్లో భారతీయ ప్రవాసులతో కూడా ప్రధాని ప్రత్యేకంగా సమావేశమ వుతా రు. పర్యటన చివరి దశలో ప్రధాని మోదీ న్యూజిలాండ్ లోని ఆక్లాండ్ను సందర్శించను న్నారు. 10,11 తేదీల్లో అక్కడే ఉంటూ ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్తో సమావేశమై ద్వైపా క్షిక సంబంధాల పురోగతిపై సమీక్షించనున్నారు. ఈ ఏడాది మార్చిలో లక్సన్ భారత్ పర్యటన అనంతరం ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడిన నేపథ్యంలో తాజా భేటీకి ప్రా ధాన్యం ఏర్పడింది. ఇరు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, వ్యాపా ర సంబంధాలను మరింత విస్తరించడంతో పాటు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్టీఏ) అమలుపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది.

## పర్యాటక రంగానికి అంతర్జాతీయ శోభ

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు ప్రత్యేక ఆలయ కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలోని అటవీ భూములను అటవీ శాఖ, పర్యాటక శాఖల సమన్వయంతో ఎకో టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. గుర్రంగూడ ఎకో పార్క్ను ఆదర్శంగా తీసుకుని నగరంలో మరిన్ని ఎకో పార్కులను ఏర్పాటు చేయాలని, ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి అర్బన్ ఫారెస్ట్లుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక అధికారిని నియమించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పురానాపూల్ హెరిటేజ్ వంతెనలను పునరుద్ధరించి పర్యాటక ఆకర్షణలుగా అభివృద్ధి చేయాలని, వంతెనలపై సందర్శకులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సీఎం సూచించారు. అవసరమైతే ట్రాఫిక్ను మళ్లించి పర్యాటకులకు అనుకూలంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబరులో



నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్కు ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి పెట్టుబడులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## గిరిజన ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు పలు అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.పురపాలక, పంచాయతీరాజ్, హోం, ఎక్సైజ్ తదితర శాఖల ద్వారా అందిస్తున్న ప్రభుత్వ సేవలపై ఈ సమావేశంలో సీఎం చర్చించారు. విశాఖపట్నం సముద్రం తీరంలో బోటు మునిగి మత్స్యకారులు గల్లంతైన ఘటనలో తక్షణ స్పందనగా ఏయే విభాగాలు ఎలా స్పందించాయన్నదే కీలకమని అన్నారు. ఏపీ అభివృద్ధిలో ప్రజాపాలనలో పొలిటికల్ మేనేజ్మెంట్ ' బ్యూరోక్రటిక్ యాక్షన్ సమపాళ్లలో ఉండాలని దిశానిర్దేశం చేశారు. పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టమ్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మదు నెలల్లో యఎల్బీల్లో చెత్త తొలగింపు పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు. గంజాయి నిర్మూలనపై తీసుకుంటున్న చర్యలపై సమాచారం ప్రజల్లోకి వెళ్లేలా చూడాలని నిర్దేశిరచారు. క్షేత్రస్థాయిలో తాగునీరు, వ్యర్థాల సేకరణకు స్వచ్ఛ రథాలు, ఇంటింటికీ చెత్త సేకరణ లాంటి అంశాల్లో స్పష్టమైన ఎసఓపీ జారీ చేయాలని ఆదేశించారు. నెలరోజుల్లోగా అన్ని ప్రభుత్వ శాఖలూ అవేర్ 2.0 ద్వారా ఏ మేరకు ఫలితాలు వచ్చాయో విశ్లేషించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనికేషన్ నెట్వర్క్ కనెక్టివిటీ కోసం మారుమల ప్రాంతాల్లోని టవర్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## కెసిఆర్ అసెంబ్లీకి రావాలి..

(మొదటి పేజీ తరువాయి)

హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాజెక్టులో నీళ్లు నిల్వ ఉంచితే కింద ఉన్న ప్రాంతమంతా కొట్టుకుపోతుందని ఎన్డీఎసఏ హెచ్చరించినా, బీఆరఎస్ నేతలు మాట్లాడుతున్న తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టు కట్టినప్పుడు గత పాలకులకు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే కాళేశ్వరానికి ఈ గతి పట్టేది కాదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దుయ్యబట్టారు. కేవలం అధికారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు మోపడం ఆపాలని హితవు పలికారు. కాళేశ్వరం ప్రపంచంలోనే ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి కేసీఆర్ ఇప్పటికైనా అసెంబ్లీకి రావాలి. కాళేశ్వరాన్ని ఎలా కట్టారో సమాధానం చెప్పి.. తాము చేసిన పాపాన్ని అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలని సవాల్ విసిరారు. వారు ఏవైనా సలహాలు, సూచనలు ఇవ్వాలనుకుంటే అసెంబ్లీ వేదికగా చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, కేసీఆర్ సభకు వచ్చి కాళేశ్వరంపై పూర్తి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆరఎస్ హయాంలోనే కాళేశ్వరం కట్టారని.. ఆ ప్రాజెక్టు పేరుతో నిధులు మెక్కారని ఎద్దేవా చేశారు. కానీ నిందలేమో తమ ప్రభుత్వంపై వేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని.. ప్రతిసారి కర్రు కాల్చి వాత పెడుతున్నారని హెచ్చరించారు. పేదోడి కష్టం తెలియని బీఆరఎస్ ప్రభుత్వానికి మాత్రం కాళేశ్వరం కట్టడానికి లక్ష కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. అధికారం కావాలనే దాహంతో తమ ప్రభుత్వంపై నిందలు మోపడం బీఆరఎస్ నేతలు ఆపాలని హితవు పలికారు. చిత్తశుద్ధితో సలహాలు ఇవ్వాలనుకుంటే అసెంబ్లీకి రావాలని కోరారు. ప్రపంచంలో ఉన్న ఏడు వింతలు కాదని.. ఎనిమిదో వింత కాళేశ్వరమని ఆనాడు చెప్పిన పెద్దమనిషి అసెంబ్లీకి రావాలని సూచించారు. కాళేశ్వరం ఎలా కట్టారో చెప్పాలని, కేసీఆర్ తెలంగాణకు చేసిన పాపాన్ని అసెంబ్లి సాక్షిగా కడుక్కోవాలని పేర్కొన్నారు. బీఆరఎస్ హయాంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అసంపూర్తిగా కట్టి మధ్యలోనే వదిలేశారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. గుడిసెలు లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం వదిలేసిన ఆ అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అన్నింటినీ రిపేర్ చేసి త్వరలోనే పేదలకు అందిస్తామని భరోసా ఇచ్చారు. అవసరమైతే తల తాకట్టు పెట్టి అయినా సరే, అర్హులైన ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చడమే తమ ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో 32 వేల పూరి గుడిసెలున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. మొదటి విడతలో ఇవ్వలేక పోయిన వాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలో ఇస్తామని.. వారికే మొదటి ప్రాధాన్యం కల్పిస్తామని వెల్లడించారు. ఏ పార్టీల్లోని లబ్ధిదారులైనా.. పైరవీ లేకుండా చిత్తశుద్ధితో ఇళ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో సిద్దిపేట గజ్వేల్, సిరిసిల్ల, నియోజకవర్గాల్లో మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అత్యధికంగా కట్టుకున్నారని చెప్పారు. వేరే నియోజకవర్గాల్లో అరకొరగా 50, 60 ఇళ్లు కట్టి అసంపూర్తిగానే వదిలేశారని తెలిపారు. రెండోవిడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామని వ్యాఖ్యానించారు. గతంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు కూడా డబ్బులు ఇవ్వాలని కేబినెట్లో నిర్ణయించామని చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న 500 ఇళ్లకు నిధులు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## కాళేశ్వరంను కూలేశ్వరం చేసిందెవరు?

మహబూబాబాద్, జూలై 6 (వార్తా వేదిక సూర్య):

కాళేశ్వరం పేరుతో కెటిఆర్ డ్రామాలు చేస్తున్నారని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తీరుపై పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మహబూబాబాద్లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సీతక్క పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. కేటీఆర్కు అధికార దాహమే తప్ప.. ప్రజలపై ప్రేమ లేదని విమర్శించారు. పదేళ్ల అధికారం లో ఉండి ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. కాళే శ్వరం కట్టింది.. కూలిపోయింది బీఆరఎస్ హయాం లోనే అని ప్రస్తావించారు. కాళేశ్వరం పేరుతో లక్ష న్నర కోట్లను వృథా చేశారని ఆరోపించారు. మళ్లీ అధికారం కావాలంటున్నారని.. ఆ ప్రాజెక్టులో నీటిని నిల్వచేస్తే పరివాహక గ్రామాలన్నీ కొట్టుకుపోవాలని కేటీఆర్ చూస్తున్నారా.. అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. పదేళ్లలో తెలంగాణ ప్రజల జీవితాలను బీఆరఎస్ తాకట్టు పెట్టిందని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో నీటి పారుదల శాఖను నాశనం చేశారని ధ్వజమెత్తారు. బీఆరఎస్ నాయకులు ఏది ముట్టుకుంటే అది నాశనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ శాఖను చక్కదిద్దామని వ్యాఖ్యానించారు. బీఆరఎస్ నాయకుల లాభం కోసం కాళేశ్వరం కట్టారు తప్ప.. తెలంగాణ ప్రజల కోసం కాదని చెప్పుకొచ్చారు. కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు ఇచ్చారని మంత్రి తెలిపారు. ఆ ప్రాజెక్టులు అన్ని అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది కేసీఆర్ హయాంలోనే.. కూలిపోయింది వాళ్ల హయాంలోనే అని ఇంజినీర్లు రిపోర్ట్ ఇచ్చారని ప్రస్తావించారు. కన్నెపల్లి పంపు దగ్గరకు పోయి ప్రాణహిత పంపు ఆన్ చేసి నీళ్లు ఇవ్వాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ నాటకాలు ఆడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సరిగ్గా కడితే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పుకొచ్చారు. బీఆరఎస్ వల్లే కాళేశ్వరం నీళ్లు ఉపయోగించలేక పోతున్నామని అన్నారు. నాసిరక నిర్మాణం వల్లే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు ఉపయోగించలేక పోతున్నామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఫౌండేషన్ తప్పుగా ఉందని అధికారులు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. కాళేశ్వరం ఇలానే కొనసాగిస్తే ప్రమాదమని అంతర్జాతీయ, జాతీయ నీటి నిపుణులు నివేదిక ఇచ్చారని అన్నారు. కేటీఆర్ కన్నా ఎన్డీఎసఏ అధికారులకు నాలెడ్జ్ ఎక్కువగా ఉందని తాను అనుకుంటున్నానని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు స్టోరేజ్ చేసినప్పుడు కూలిపోతే కింద ఉన్న 40 ఊర్లు, భద్రాచలం కొట్టుకుపోతుందని హెచ్చరించారు. బీఆరఎస్ నాయకులు కమిషన్లకు కక్కుర్తి పడి తుమ్మడిహెట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టకుండా తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. లేకపోతే ఎప్పుడో ఉత్తర తెలంగాణ సస్యశామలం అయ్యేదని వివరించారు. తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసింది కాక ఇప్పుడు ఎదురుదాడి విమర్శలు చేయడంపై మంత్రుఇ సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 'రైతు భరోసా' రికార్డు: తుమ్మల

హైదరాబాద్, జూలై 6 ( వార్తా వేదిక సూర్య )

రైతు సంక్షేమం, సహకార రంగ బలోపేతంపై రాష్ట్ర ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు భరోసా పథకం కింద రికార్డు స్థాయిలో నిధులు విడుదల చేస్తూనే, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నిర్వహణను పటిష్ఠం చేసేందుకు మరో ఏడు సంఘాలకు ప్రత్యామ్నాయ పర్సన్-ఇన్-చార్జ్ కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. జూన్ 30న రైతు భరోసా నిధుల విడుదల ప్రారంభించిన ప్రభుత్వం కేవలం ఆరు రోజుల్లోనే 68.37 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.7,490.72 కోట్లను నేరుగా జమ చేసి రికార్డు సృష్టించిందని మంత్రి తెలిపారు. సోమవారం 6 నుంచి 7 ఎకరాల వరకు సాగుభూమి కలిగిన రైతుల ఖాతాల్లోనూ రైతు భరోసా సాయాన్ని జమ చేసినట్లు చెప్పారు. దీంతో ఇప్పటివరకు 124.85 లక్షల ఎకరాల సాగుభూమికి చెందిన 68.37 లక్షల మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఐదు విడతల్లో 6 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా అందించామని, తాజాగా 6 నుంచి 7 ఎకరాల వరకు సాగు చేసే రైతులకు కూడా నిధులు విడుదల చేశామని మంత్రి వివరించారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం సమయానుకూలంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. అదే సమయంలో రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నిర్వహణను సమర్థవంతంగా కొనసాగించేందుకు మరో ఏడు పీఏసీఎస్లకు ప్రత్యామ్నాయ నాన్-అఫీషియల్ పర్సన్-ఇన్-చార్జ్ కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే 20 సంఘాలకు కమిటీలు నియమించగా, తాజా ఉత్తర్వులతో మరో ఏడు సంఘాలు ఈ జాబితాలో చేరాయని చెప్పారు. కరీంనగర్ జిల్లాలోని దేవంపల్లి, గట్టుదుద్దెనపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, చందుపట్ల, బీబీనగర్, వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి, వికారాబాద్ జిల్లాలోని పూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఈ కమిటీలను నియమించినట్లు వెల్లడించారు. తెలంగాణ సహకార సంఘాల చట్టం ప్రకారం ఈ కమిటీలు ఆరు నెలలపాటు లేదా ఎన్నికలు జరిగే వరకు, లేదా తదుపరి ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడే వరకు విధులు నిర్వహిస్తాయని తెలిపారు. కమిటీలు వెంటనే బాధ్యతలు స్వీకరించి సంఘాల నిర్వహణను పర్యవేక్షించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని సహకార సంఘాల ప్రత్యేక కమిషనర్, రిజిస్ట్రార్ను మంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారు.

## లైఫ్ సైన్సెస్ హబ్గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కొనే సమగ్ర వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం కరకపట్ల బయోటెక్ పార్క్-3లో రూ.800 కోట్ల పెట్టుబడితో సిరో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి సమీకృత ఆంకాలజీ ఔషధ తయారీ కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణను పారిశ్రామిక రంగంలో దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జహీరాబాద్ నిమ్జ్ను దేశంలోనే మోడల్ తయారీ జోన్గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో పర్యావరణ హిత గ్రీన్ ఫార్మా పరిశ్రమలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రపంచవ్యాప్తంగా వినియోగించే కొత్త ఔషధ మాలిక్యూల్ తెలంగాణ నుంచే వెలువడేలా అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047, నెక్స్ట్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ ద్వారా పరిశోధన నుంచి ఉత్పత్తి వరకు అన్ని దశలను అనుసంధానించే ప్రత్యేక వ్యవస్థను రూపొందిస్తున్నామని, బయోలాజిక్స్, బయోసిమిలర్స్, సెల్ అండ్ జీన్ థెరపీలు, కృత్రిమ మేధ, డిజిటల్ హెల్త్ వంటి అత్యాధునిక రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, హిల్ట్ విధానాలపై ప్రతిపక్షాలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయని శ్రీధర్ బాబు విమర్శించారు. రెండున్నరేళ్లలో రాష్ట్రం సాధించిన పారిశ్రామిక ప్రగతిని చూసి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కొత్తగా ప్రారంభించిన ప్లాంట్లో అత్యాధునిక కంటైన్మెంట్ టెక్నాలజీతో క్యాన్సర్ చికిత్సకు అవసరమైన ఓరల్ ఆంకాలజీ ఔషధాలు, స్టెరిలైజ్డ్ ఇంజెక్టబుల్స్, లైయోఫిలైజ్డ్ పౌడర్ ఇంజెక్షన్లు, సాఫ్ట్ జెల్ క్యాప్సూల్స్ను తయారు చేయనున్నట్లు తెలిపారు. ఈ యూనిట్ ద్వారా తొలి దశలో 500 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని, రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. దేశీయ ఫార్మా రంగ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్గా మరింత బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సంస్థ ప్రతినిధులు డాక్టర్ గోవిందరెడ్డి, డాక్టర్ మధుసూదన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2028 నాటికి ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తి

హైదరాబాద్, జూలై6 (వార్త వేదిక సూర్య):

దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టును జూన్ ?2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. రిళిమవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఎసఎల్బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సవిక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అనుమతులను వేగంగా పూర్తి చేసి పనులు నిరంతరాయంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టన్నెల్తో పాటు డిండి ప్రాజెక్టు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణాన్ని ఒకే సమగ్ర ప్రాజెక్టుగా భావించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టన్నెల్ పనులు పునఃప్రారంభించిన తర్వాత ఇప్పటికే అర కిలోమిటర్కు పైగా పురోగతి నమోదైందని తెలిపారు. దేవరకొండ వైపు నుంచి పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, శ్రీశైలం వైపు కూడా అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సాగుతున్నాయని చెప్పారు. టన్నెల్ పనులను మరింత వేగవంతం చేసేందుకు మదు అత్యాధునిక ఆర్మ్ బూమర్ యంత్రాలు ముంబై పోర్టుకు చేరాయని, ఈ నెలాఖరులో పనుల ప్రదేశానికి చేరుకుని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనున్నాయని వెల్లడించారు. ఎసఎల్బీసీ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని తరలించి 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు, 618 ఎ'లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సురక్షిత తాగునీరు, అలాగే పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా అందుతుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుకు సవరించిన పరిపాలనా అనుమతి వ్యయం సుమారు రూ.12,718 కోట్లు అని తెలిపారు. పనుల వేగం ఎంత ముఖ్యమైనదైనా, కార్మికుల భద్రత దానికంటే ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. టన్నెల్ అంతటా తగిన లైటింగ్, సమర్థవంతమైన వెంటిలేషన్, సీనియర్ జియాలజిస్టులు, అథారిటీ ఇంజినీర్లు, నిపుణుల నిరంతర పర్యవేక్షణతో పనులు కొనసాగించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. న్నెల్ వద్ద పనిచేసే సిబ్బందిని ఇప్పటికే మడింతలు పెంచినట్లు, అదనపు యంత్రాలు, ప్రత్యేక పరికరాలు, సాంకేతిక నిపుణులను సవికరిస్తున్నట్లు తెలిపారు. యంత్రాల రవాణా, కస్టమ్స్ అనుమతులు, సాంకేతిక సిబ్బంది నియామకం వంటి అంశాల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిండి ప్రాజెక్టు, నక్కలగండి రిజర్వాయర్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కాలువల నెట్వర్క్ పూర్తయితేనే ఎసఎల్బీసీ పూర్తి ప్రయోజనాలు రైతులకు అందుతాయని మంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హై లెవల్ కెనాల్, లో లెవల్ కెనాల్, ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం, కాలువల సామర్థ్య పెంపు పనులపైనా సవిక్ష నిర్వహించిన మంత్రి, అవసరమైన చోట కాలువలను విస్తరించి భవిష్యత్తులో అదనపు నీటి ప్రవాహాలను సురక్షితంగా మోయగల విధంగా రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. 'ఎసఎల్బీసీ, డిండి ప్రాజెక్టులను జూన్?2028 నాటికి అన్ని విధాలుగా పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులు దక్షిణ తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా, ఎ'లోరైడ్ బాధిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించి ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాయి' అని అన్నారు. సవిక్షలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్'ఇన్'చీఫ్ (జనరల్) వి. రమేష్ బాబు, ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.






## ఓటరు సవరణపై కాంగ్రెస్ ఫోకస్

**'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి..ఆరు గ్యారంటీలను ఇంటింటికీ తీసుకెళ్లాలి**

**సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ శ్రేణులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం**

హైదరాబాద్, జూలై 6 ( వార్తా వేదిక సూర్య )

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయింపు కాకుండా చూడాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

ప్రజాభవన్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఓటరు జాబితాలో అన్‌మ్యాపింగ్, పేర్ల స్పెల్లింగ్ లోపాలు, ఇంటి పేర్ల మార్పులు, ఇతర సాంకేతిక సమస్యలను బూత్ స్థాయిలోనే గుర్తించి వెంటనే సరిచేయాలని సూచించారు. బీఎల్ఏలు, డివిజన్ స్థాయి నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్యసాయం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులు, ఇందిరమ్మ జీవిత బీమా వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులకు సూచించారు. అలాగే హైదరాబాద్ నగరంలో రూ.40 వేల కోట్లతో చేపడుతున్న రోడ్లు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు తదితర అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భయరహిత, స్వేచ్ఛాయుత పాలన అందిస్తున్నామని భట్టి పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా కార్యకర్తలు చొరవ చూపాలని సూచించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో అన్‌మ్యాపింగ్, లాజికల్ డిస్క్రిపెన్సీ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా బీఎల్ఏలు, బీఎల్ఓలతో సమన్వయం చేసి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్ ఫహీం ఖురేషి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో మంత్రి జూపల్లి సమీక్ష

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )



కలెక్టర్, అటవీ, రెవెన్యూ శాఖ అధికారులతో సమస్యలపై చర్చ


కొల్లాపూర్ నియోజకవర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా లిమంత్రి జూపల్లి కృష్ణారావు లి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. సంబంధిత ఆర్‌డీఓలు, తహసీల్దార్లను వెంటబెట్టుకొని కలెక్టరేట్‌కు వెళ్లిన మంత్రి.. జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులు, ఆర్‌డీఓలు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.బి

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాఖల మధ్య సమన్వయ లోపంతో ప్రజా సమస్యలు పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. రెవెన్యూ, అటవీ శాఖలకు సంబంధించిన సమస్యలపై సమన్వయంతో పనిచేసి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.

## ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉంది

**బిఆర్ఎస్ నాయకులు - రాజేష్**

సికింద్రాబాద్, జూలై 06(వార్త వేదిక సూర్య)



ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్ అన్నారు. సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ పాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ... ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. బలమైన ప్రజాస్వామ్యానికి ప్రతి ఓటు విలువైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ బాబా, బకర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి

**- డాక్టర్ బూర నర్సయ్య గౌడ్**

హైదరాబాద్, నాంపల్లి, జూలై 6:



డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారి చిత్రపటానికి మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ప్రావీ విశ్వకర్మ యోజన తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్వతంత్ర భారతదేశ తొలి కేంద్ర మంత్రివర్గంలో పరిశ్రమలు మరియు సరఫరాల శాఖ మంత్రిగా సేవలందించిన మహోన్నత నాయకుడని అన్నారు. దేశ సమగ్రత, జాతీయవాదం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడిగా, భారతీయ జనసంఘ్‌ను స్థాపించి దేశ రాజకీయాలకు జాతీయవాద దిశను చూపిన దార్శనికుడిగా ఆయనను కొనియాడారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన విధానాన్ని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారని, "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండకూడదు" అనే నినాదంతో దేశ ఏకత్వం కోసం ఉద్యమించారని తెలిపారు. ఆ ఉద్యమంలో భాగంగా జమ్మూ కాశ్మీర్‌కు వెళ్లిన సమయంలో అరెస్టై, 1953 జూన్ 23న నిర్బంధంలోనే ఆయన ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించిన ప్రత్యేక నిబంధనలను రద్దు చేయడం ద్వారా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి చిరకాల సంకల్పాన్ని సాకారం చేసిందని, ఇది దేశ ఏకత్వాన్ని మరింత బలోపేతం చేసిన చారిత్రాత్మక నిర్ణయమని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశభక్తి, త్యాగం, జాతీయ సమగ్రత పట్ల ఉన్న అంకితభావం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలను ఆచరణలో కొనసాగించడమే వారికి నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలు బస్తాలు మోస్తే.. సీఎం ఢిల్లీ పెద్దలకు డబ్బుల మూటలు మోస్తున్నారు: కేటీఆర్



**కాళేశ్వరం పంపులు ఆన్ చేయక రైతులను నష్టపరుస్తున్నారని విమర్శ**

**హమాలీల కూలీ రేట్ల పెంపు బీఆర్ఎస్ ఘనతేనని వ్యాఖ్య**

**మల్లాపూర్ హమాలీ యూనియన్ మహాసభలో ప్రసంగం**

హైదరాబాద్, జూలై 6 ( వార్తా వేదిక సూర్య ):

రాష్ట్రంలో హమాలీలు కష్టపడి వడ్ల బస్తాలు మోస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దల కోసం డబ్బుల మూటలు మోస్తూ తెలంగాణ ప్రయోజనాలను విస్మరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్రస్థాయిలో విమర్శించారు. మల్లాపూర్‌లో నిర్వహించిన 18వ హమాలీ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ మహాసభలో ఆయన మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, హమాలీలు, మిల్లు యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు సాగునీరు, హమాలీలకు ఉపాధి, మిల్లర్లకు భరోసా కల్పించామని పేర్కొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం కన్నెపల్లి పంప్‌హౌస్‌లో పంపులను ప్రారంభించడం లేదని, లక్ష క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదిలేస్తోందని విమర్శించారు. రైతులకు సాగునీరు అందిస్తే మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే పంటలను ఎండబెడుతున్నారని ఆరోపించారు. రైతులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాన్ని సమర్థ నాయకత్వం పాలిస్తే రైతులు, కార్మికులు, పేదలు సంతోషంగా ఉంటారని పేర్కొన్న కేటీఆర్, కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో తెలంగాణ వ్యవసాయ రంగంలో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల సాగు విస్తీర్ణం పెరిగి రైతులకు మేలు జరిగిందని చెప్పారు.

హమాలీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందని, కూలీ రేట్లను రూ.8 నుంచి రూ.26కు పెంచడం తమ ప్రభుత్వ ఘనతేనని తెలిపారు. గతంలో ఐదేళ్లకోసారి మాత్రమే రేట్లు పెరిగేవని, బీఆర్ఎస్ హయాంలో రెండేళ్లకోసారి సవరణలు చేపట్టడం వల్ల హమాలీల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తాము కట్టుబడి ఉన్నామని, ఆరోగ్య భద్రతతో పాటు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అధికారంలో లేకపోయినా ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కు కొనసాగుతోందని, మరో రెండేళ్లలో కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుని తెలంగాణ అభివృద్ధిని తిరిగి గాడిలో పెడదామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# రైతు భరోసాలో రికార్డు..

**సహకార సంఘాల బలోపేతానికి మరో అడుగు**

**ఆరు రోజుల్లో 68.37 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,490.72 కోట్లు జమ**

**మరో ఏడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రత్యామ్నాయ కమిటీల నియామకం**

హైదరాబాద్, జూలై 6 ( వార్తా వేదిక సూర్య )



రైతు సంక్షేమం, సహకార రంగ బలోపేతంపై రాష్ట్ర ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు భరోసా పథకం కింద రికార్డు స్థాయిలో నిధులు విడుదల చేస్తూనే, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నిర్వహణను పటిష్ఠం చేసేందుకు మరో ఏడు సంఘాలకు ప్రత్యామ్నాయ పర్సన్-ఇన్-చార్జ్ కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.

జూన్ 30న రైతు భరోసా నిధుల విడుదల ప్రారంభించిన ప్రభుత్వం కేవలం ఆరు రోజుల్లోనే 68.37 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.7,490.72 కోట్లను నేరుగా జమ చేసి రికార్డు సృష్టించిందని మంత్రి తెలిపారు. సోమవారం 6 నుంచి 7 ఎకరాల వరకు సాగుభూమి కలిగిన రైతుల ఖాతాల్లోనూ రైతు భరోసా సాయాన్ని జమ చేసినట్లు చెప్పారు. దీంతో ఇప్పటివరకు 124.85 లక్షల ఎకరాల సాగుభూమికి చెందిన 68.37 లక్షల మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు.

ఇప్పటికే ఐదు విడతల్లో 6 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా అందించామని, తాజాగా 6 నుంచి 7 ఎకరాల వరకు సాగు చేసే రైతులకు కూడా నిధులు విడుదల చేశామని మంత్రి వివరించారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం సమయానుకూలంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు.

అదే సమయంలో రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నిర్వహణను సమర్థవంతంగా కొనసాగించేందుకు మరో ఏడు పీఏసీఎస్‌లకు ప్రత్యామ్నాయ నాన్-అఫీషియల్ పర్సన్-ఇన్-చార్జ్ కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే 20 సంఘాలకు కమిటీలు నియమించగా, తాజా ఉత్తర్వులతో మరో ఏడు సంఘాలు ఈ జాబితాలో చేరాయని చెప్పారు. కరీంనగర్ జిల్లాలోని దేవంపల్లి, గట్టుదుద్దెనపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, చందుపట్ల, బీబీనగర్, వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి, వికారాబాద్ జిల్లాలోని పూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఈ కమిటీలను నియమించినట్లు వెల్లడించారు. తెలంగాణ సహకార సంఘాల చట్టం ప్రకారం ఈ కమిటీలు ఆరు నెలలపాటు లేదా ఎన్నికలు జరిగే వరకు, లేదా తదుపరి ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడే వరకు విధులు నిర్వహిస్తాయని తెలిపారు. కమిటీలు వెంటనే బాధ్యతలు స్వీకరించి సంఘాల నిర్వహణను పర్యవేక్షించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని సహకార సంఘాల ప్రత్యేక కమిషనర్, రిజిస్ట్రార్‌ను మంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ విప్‌ల ప్రత్యేక కార్యాలయాల ప్రారంభం

హైదరాబాద్, జూలై 6 ( వార్తా వేదిక సూర్య )



తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో ప్రభుత్వ విప్‌లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే వేముల వీరేశంకు కేటాయించిన ప్రత్యేక కార్యాలయాలను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభుత్వ విప్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలులో వారు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. శాసనసభతో పాటు ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ ప్రజా సేవలో మరింత విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేమ్ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## లక్ష్మీపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )

చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో అనారోగ్య బాధితులకు మంత్రి జూపల్లి ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ ఆధ్వర్యంలో లబ్ధిదారులు బొల్లారం వెంకటశేషమ్మకు రూ.25,000, నందినికి రూ.20,000 చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కృష్ణప్రసాద్ యాదవ్, ఉపసర్పంచ్ మురళి, కార్యదర్శి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుల్గర్ చర్ల-గోపాలదిన్నె రహదారి అధ్వాన స్థితి

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )



పుల్గర్ చర్ల, గోపాలదిన్నె గ్రామాల మధ్య రహదారి పూర్తిగా అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్డుపై గుంతల్లో నీరు నిల్వ కావడంతో వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. ద్విచక్ర వాహనదారులు, రైతులు ఈ మార్గంలో ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రవేట్ పాఠశాలల్లో విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలి


**ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి**

**విద్య హక్కు చట్టాన్ని పటిస్టంగ అమాలు చేయ్యాలి**

**ప్రైవేట్ విద్యా సంస్థల్లో స్టేషనారి పాఠ్యపుస్తకాల వ్యాపారాన్ని అరికట్టాలి**

**బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్**

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )



కొల్లాపూర్ పట్టణం లోని ప్రవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలనీ, ఎంఇఓ వీజూా కి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల నుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నా , ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విద్య హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని పాఠ్య పుస్తకాలను టై బెల్ట్ యూనిఫామ్ షు లను అధిక ధరలకు అమ్ముకుంటూ విద్యను వ్యాపారం చేస్తున్నారాని అన్నారు విద్యను వ్యాపారంగా మారుస్తూ విద్యార్థులపై విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక భారం మోపుతున్న ప్రవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలపై జిల్లా కలెక్టర్ గారు విద్యాశాఖ అధికారులు యదేచ్ఛగా జరుగుతున్న విద్యా వ్యాపారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నాగసానిపల్లిలో క్షయ నియంత్రణ కార్యక్రమం

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )



శ్రీరంగాపూర్ మండలం నాగ సానిపల్లి గ్రామంలో సోమవారం చెస్ట్ ఎక్రే ద్వారా క్షయవ్యాధి నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ.. క్షయ వ్యాధి గుర్తింపు, నియంత్రణలో ఛాతీ ఎక్రేలు కీలకమని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు మందులు వాడితే వ్యాధి నయం అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, భరత్, లక్ష్మారెడ్డి, శోభారాణి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

మహబూబ్ నగర్ జులై 6 ( వార్తా వేదిక సూర్య ) :

రాజాపూర్ మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామనికి చెందిన గుళ్ళ చంద్రమ్మ(58)అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుళ్ళ అనూష మల్లేష్, డిప్యూటీ సర్పంచ్ యాదయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ఆకుల రాములు, రాజు గౌడ్, గుళ్ళ జగన్, మంగలి రమేష్, గుళ్ళ సంతోష్ గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

4 యాదాద్రి భువనగిరి GENERAL NEWS
https://epaper.vaarthavedikasurya.com
www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
07, జులై 2026
సంపుటి : 2 సంచిక : 48
Follow:

# చేంజ్ టు లెగసీ థీమ్‌తో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఎస్ఐర్ సమ్మిట్‌కు ఆహ్వానం

**మా టీవీ గుడి చానెల్ దివ్య భక్తి గీతాల క్యాసెట్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు**

**- భక్తి--సంస్కృతి పరిరక్షణకు ఆధ్యాత్మిక వేదికలే బలమైన పునాది**

రాజేంద్రనగర్, జులై 06 ( వార్త వేదిక సూర్య ) :

భక్తి, సంస్కృతి, సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రతి ఇంటికి, ప్రతి హృదయానికి చేరవేసే లక్ష్యంతో మా టీవీ గుడి చానెల్ రూపొందించిన దివ్య భక్తి గీతాల క్యాసెట్‌ను మాజీ మంత్రి తనీరు హరీష్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, భక్తి గీతాలు మనిషికి ప్రశాంతతను అందించే శక్తిగా నిలుస్తాయని, భారతీయ సంస్కృతి సమాజానికి మూలస్తంభమని అన్నారు. ఈ విలువలను భావితరాలకు చేరవేయడంలో ఇటువంటి ఆధ్యాత్మిక వేదికలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భక్తి, భారతీయ సంస్కృతిపై యువతలో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని మా టీవీ గుడి చానెల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, ఛానెల్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో చోట మనోజ్ కుమార్, సితారాం దూళిపాల, ఏర్పుల శ్రీకాంత్, రామాంజనేయులు, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








## ఓటరు నమోదు, సవరణలకు ప్రజలకు సహకారం అందించిన బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

సికింద్రాబాద్, జూలై 06(వార్త వేదిక సూర్య)

ఓటరు నమోదు, సవరణలకు ప్రజలకు సహకారం అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్. సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పరిధిలోని బిఎల్ఓ అఖిల తో కలిసి పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తు ఎన్యూమరేషన్ పాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేష్ గౌడ్ మాట్లాడుతూ...ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని, ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్నికల సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా రూ.7.50 కోట్ల రోడ్ల పనులకు శంకుస్థాపన

రాజేంద్రనగర్, జులై 06 ( వార్త వేదిక సూర్య) :



హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలంలో చేపట్టనున్న సీసీ, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. సుమారు రూ.7.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. కాచారం, చౌదర్‌గూడ, పాల్మకూల్ గ్రామాల్లో చేపట్టనున్న సీసీ, బీటీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, హెచ్ఎండీఏ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ముఖర్జీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

సికింద్రాబాద్, జూలై 06(వార్త వేదిక సూర్య)



ముఖర్జీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. సోమవారం జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మోండా డివిజన్ బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక మాట్లాడుతూ...డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జిత్తు గుప్తా, ప్రశాంత్ జైన్, జనరల్ సెక్రటరీ సుభాష్, నరేందర్, యువ మోర్చా అధ్యక్షుడు సాయి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు గణేష్, గోవర్ధన్, మనీ, నర్సింగ్, రాహుల్ పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్‌లో ట్రిబుల్ ఐటీ క్యాంపస్ నిర్మాణానికి రూపకల్పన సిద్ధం

మహబూబ్ నగర్ జులై 6 ( వార్తా వేదిక సూర్య ) :

మహబూబ్ నగర్ జిల్లాలో ప్రతిపాదిత ట్రిబుల్ ఐటీ కళాశాల క్యాంపస్ నిర్మాణానికి సంబంధించి రూపొందించిన సైట్ లేఅవుట్ ప్లాన్‌ను ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.తెలంగాణ ఎడ్యుకేషన్ & వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఘనపతి రెడ్డి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షఫీ మరియు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ ప్రాజెక్ట్‌ను సమగ్రంగా రూపకల్పన చేశారు. ట్రిబుల్ ఐటీ కళాశాల క్యాంపస్ ప్రైడ్ ఆఫ్ మహబూబ్ నగర్ గా ఉండనున్నదని ,సుమారు 6 వేల మంది విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం 40 ఎకరాల విస్తీర్ణంలో , 3.50 లక్షల ఎస్ఎఫ్ టితో నిర్మించనున్న ఈ ట్రిబుల్ ఐటీ క్యాంపస్, బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44) సమీపంలో ఏర్పాటు చేయనుండటంతో రవాణా సౌకర్యం సులభంగా అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాజెక్ట్‌లో భాగంగా అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, అకాడమిక్ బ్లాక్స్, పియుసి భవనాలు నిర్మించనున్నారు. విద్యార్థుల వసతి కోసం బాలురు, బాలికలకై వేర్వేరు హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా కిచెన్ & డైనింగ్ హాళ్లు, సూపర్ మార్కెట్, హెల్త్ కేర్ సెంటర్, సెక్యూరిటీ బ్లాక్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని లైబ్రరీ, ఆధునిక ల్యాబొరేటరీలు, ఆడిటోరియం, ఓపెన్ థియేటర్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్లు, గెస్ట్ హౌస్, ఫ్యాకల్టీ క్వార్టర్స్ వంటి సదుపాయాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థుల క్రీడా అభివృద్ధి కోసం విస్తృతమైన క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్ మరియు వాలీబాల్ కోర్టులు కూడా ప్రణాళికలో భాగంగా ఉన్నాయి. క్యాంపస్ అంతటా విశాలమైన అంతర్గత రోడ్లు నిర్మించనున్నారు. తాగునీటి సదుపాయం కోసం బోర్‌వెల్స్, వాటర్ ట్యాంకులు, అలాగే పారిశుధ్యానికి సంబంధించిన సెప్టిక్ ట్యాంకులు వంటి మౌలిక వసతులను సమగ్రంగా కల్పించనున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత మహబూబ్ నగర్ జిల్లాలో విద్యా రంగానికి కొత్త దిశానిర్దేశం అవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.క్యాంపస్ స్థాపనతో స్థానిక విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి రావడంతో పాటు, జిల్లాకు విద్యా కేంద్రంగా గుర్తింపు పెరగనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు మార్గదర్శకం



**బీజేపీ రాష్ట్ర నాయకుడు కొత్త సోల్కర్ రెడ్డి**

జతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కొత్త సోల్కర్ రెడ్డి పాల్గొని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... దేశ సమైక్యత, జాతీయవాదం, భారత అభ్యున్నతి కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చరిత్రలో చి ం ె ా ం ం ం గా నిలిచిపోతాయనిపేర్కొన్నారు. భారతదేశ సమగ్రత, జాతీయ భావజాల పరిరక్షణ కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి ప్రతి భారతీయుడికి ఆదర్శమని కొనియాడారు. దేశ ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేసిన మహనీయుడిగా ఆయనను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నేటి యువతతో పాటు ప్రతి పార్టీ కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని, దేశాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలనే 2 సంకల్పాన్ని కలిగిస్తాయని తెలిపారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చూపిన మార్గంలో నడుస్తూ

దేశాభివృద్ధి, జాతీయ సమైక్యత, ప్రజాసేవకు కట్టుబడి పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, వివిధ విభాగాల పదాధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

## వర్ధంతి వేడుకల్లో కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్

కోరుట్ల, జూలై 6:(వార్త వేదిక సూర్య )

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి పురస్కరించుకొని కోరుట్లలోని జగ్జీవన్ చౌరస్తా వద్ద డాక్టర్ జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, స్థానిక కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి ఎంతో పోరాటం చేసి భారత దేశ స్వాతంత్ర్యం కొరకు, భారత ప్రభుత్వంలో వ్యవసాయ రంగ శాఖ మంత్రివర్యులుగా ఉండి హరిత విప్లవం వ్యవసాయానికి నాంది పలికి నూతన అధ్యాయానికి చొరవ చూపి కేంద్ర మంత్రి పదవులు కొనసాగుతూ భారత దేశ ఉప ప్రధానిగా కొనసాగారన్నారు. ఇలాంటి మహానుభావుల వర్ధంతి నిర్వహించాలని, అందరూ ఐకమత్యంగా పార్టీలకతీతంగా పాల్గొని, చేసిన సేవలు చాటి చెబుతూ చూపిన మార్గంలో నడవాలని అన్నారు. ఏదైనా విద్యతోనే ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందుతారని, మహనీయులు




## మా టీవీ గుడి చానెల్ దివ్య భక్తి గీతాల క్యాసెట్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు

**- భక్తి--సంస్కృతి పరిరక్షణకు ఆధ్యాత్మిక వేదికలే బలమైన పునాది**

రాజేంద్రనగర్, జులై 06 ( వార్త వేదిక సూర్య ) :

భక్తి, సంస్కృతి, సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రతి ఇంటికి, ప్రతి హృదయానికి చేరవేసే లక్ష్యంతో మా టీవీ గుడి చానెల్ రూపొందించిన దివ్య భక్తి గీతాల క్యాసెట్‌ను మాజీ మంత్రి తనీరు హరీష్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, భక్తి గీతాలు మనిషికి ప్రశాంతతను అందించే శక్తిగా నిలుస్తాయని, భారతీయ సంస్కృతి సమాజానికి మూలస్తంభమని అన్నారు.

ఈ విలువలను భావితరాలకు చేరవేయడంలో ఇటువంటి ఆధ్యాత్మిక వేదికలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భక్తి, భారతీయ సంస్కృతిపై యువతలో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని మా టీవీ గుడి చానెల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, ఛానెల్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో చోట మనోజ్ కుమార్, సితారాం దూళిపాల, ఏర్పుల శ్రీకాంత్, రామాంజనేయులు, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌ల నూతన ఛాంబర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ జులై 6 ( వార్తా వేదిక సూర్య ) :

మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో ప్రభుత్వ విప్‌లకు కేటాయించిన నూతన ఛాంబర్ ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కలిసి సందర్భంగా ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం అసెంబ్లీ ప్రాంగణంలో కేటాయించిన నూతన ఛాంబర్‌ను ప్రారంభించగా,అలాగే ప్రభుత్వ విప్‌లు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా నూతన ఛాంబర్ కేటాయించారు.వారికి ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాసనసభ ప్రాంగణంలోని మీడియా అడ్వైజరీ కమిటీ నూతన కార్యాలయాన్ని సైతం ప్రారంభించి, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంలో, ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవడంలో, శాసనసభ వ్యవహారాల నిర్వహణను సమర్థవంతంగా మరింతగా ముందుకు తీసుకెళ్లడంలో విప్ లకు నూతనంగా కేటాయించిన ఛాంబర్ కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నామని ఆయన చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మరింత అంకితభావంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ప్రభుత్వ కళాశాలలో 'గ్రీన్ క్యాంపస్

వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )



ఆత్మకూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టణ ఏబీవీపీ నాయకులు ఆధ్వర్యంలో సోమవారం'గ్రీన్ క్యాంపస్- క్లీన్ క్యాంపస్' కార్యక్రమం నిర్వహించారు. ఏబీవీపీ నాయకులు విద్యార్థులతో కలిసి కళాశాల పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ దేవర్ల కార్తీక్ మాట్లాడుతూ కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్లో వనపర్తి జట్టు


వార్తా వేదిక సూర్య - ( కొల్లాపూర్ )



తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలై 3-5 వరకు జరిగిన సబ్ జూనియర్ బాలికల ఫుట్బాల్ టోర్నీలో వనపర్తి జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించింది. జట్టులో ఏదుల జడ్పీహెచ్ఎస్కు చెందిన భవాని, సువర్ణ, స్వాతి కీలక ఆటతీరుతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ వి.రాజేందర్, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు, గ్రామ పెద్దలు వారిని అభినందించారు.

## జయాదగిరి గుట్ట దేవస్థానం బోర్డ్ మెంబర్ ను ఘనంగా సత్కారించిన సిరిపురం సర్పంచ్ చీటకోరు సంపత్ జిల్లా నాయకులు బస్వగాని అనిల్

జనగాం జూలై 06 ( వార్త వేదిక సూర్య )



జనగామ జిల్లా కార్యాలయం లో నూతనంగా యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డ్ మెంబెర్ గా ఎన్నికైన డా,, లక్ష్మి నారాయణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లకావత్ ధనవంతినిని సర్పంచ్ చీటకోరు సంపత్ జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్వగాని అనిల్ శాలువతోఘనంగా సత్కరించరు వారు మాట్లాడుతూ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నాము అని అన్నారు.









## మొయినాబాద్ మండలంలో డాక్టర్ షామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

### - వృక్షపోషణ కార్యక్రమం నిర్వహణ

మొయినాబాద్, జూలై 06 (వార్తా వేదిక సూర్య )

మొయినాబాద్ మండలం ఆధ్వర్యంలో కనకమామిడి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాతల్లో ఒకరు, విశిష్ట న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధులు, ఆర్యసమాజ్ కు చెందిన ఆధ్యాత్మిక గురువు, ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, హిందూ మహాసభ మాజీ అధ్యక్షులు డాక్టర్ షామా ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి స్మృతిలో పర్యావరణ పరిరక్షణ సందేశంతో విస్తృత వృక్షపోషణ కార్యక్రమం (చెట్లు నాటడం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంవెల్లి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ ముఖర్జీ గారి ఆదర్శాలను ప్రస్తావించారు. మొయినాబాద్ మండల అధ్యక్షులు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాయనోళ్ళ రవీందర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు శ్రీధర్, రంగారెడ్డి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి అత్తాపురం శ్రీనివాస్ గౌడ్ , సీనియర్ నాయకులు వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాగేష్, పల్లె రాంరెడ్డి, మరియు పార్టీ కార్యకర్తలు జంగయ్య, సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నవారు డాక్టర్ షామా ప్రసాద్ ముఖర్జీ గారి జీవిత విశేషాలు, వారు భారత రాజ్యాంగ రూపకల్పనలో పోషించిన పాత్ర, విద్యా రంగంలో వారి కృషి, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వారి నిబద్ధతను స్మరించుకున్నారు. ఒక్కొక్క చెట్టు ఒక్కొక్క జ్ఞాపకార్థంగా నాటుతూ, ఆయన ఆదర్శాలను కొనసాగించాలని నిర్ణయించుకున్నారు.

## సర్ ప్రక్రియను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

### ఓటర్లకు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

బాలానగర్, జూలై 06 (వార్త వేదిక సూర్య) :



ఎస్.ఐ.ఆర్ – స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్‌లో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సర్ ప్రక్రియను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అని అధికారులు, బీఎల్‌వోలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని, ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తి సహకారం అందించాలని స్థానిక నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి నగర్ బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, సుదర్శన్ రెడ్డి, సాగర్, విష్ణు, కరుణాకర్ పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

### ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం

### ప్రగతి నగర్ వన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు

కూకట్ పల్లి, జూలై 06 (వార్త వేదిక సూర్య) :



ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని ప్రగతి నగర్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో ప్రగతి నగర్ లో బూతులు 604,605,606 లలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, బి ఎల్ ఓ లు సరిత, అరుంధతి, సునీత, బిల్ కలెక్టర్ రమేష్ లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం మాచర్ల విష్ణు మాట్లాడుతూ18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి” అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని, ఈ బాధ్యతను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## బాబుల్ రెడ్డి నగర్‌లో బిఆర్ఎస్ ‘బస్తీ బాట’

### రోడ్లు, కలుషిత నీటిపై స్థానికుల గోస!

### - మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే.. అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తాం: ఎస్. వెంకటేష్

### - ఎమ్మెల్యే నివాసానికి దగ్గర్లో ఉన్నా కరవైన అభివృద్ధి

రాజేంద్రనగర్, జూలై 06 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ బస్తీబాట కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బస్తీవాసులు అడుగడుగునా ఎదురవుతున్న సమస్యలను వివరించారు. దెబ్బతిన్న రహదారులు, మురుగు కాలువల దుస్థితి, మంచినీటి పైప్‌లైన్లకు రంధ్రాలు ఏర్పడి కలుషిత నీరు సరఫరా కావడం, పారిశుద్ధ్య సమస్యలు, అభివృద్ధి పనుల నిర్లక్ష్యం వంటి అంశాలపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని వాపోయారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లపై పాలకులు చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. బస్తీల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ నిరంతరం ప్రజల పక్షాన



పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ శ్రీను, సింహాద్రి, ఆర్. కుమార్, జేసీబీ ప్రకాష్, బొంబాయి రవి, నవీన్, సూరి, కార్తీక్, శ్రీను, అశోక్, నాని, మహేందర్, అఖిల్, రామస్వామి, మోహన్, వెంకటరమణ, అనిల్, సంతోష్, మురళి, శేఖర్, కిరణ్, లక్ష్మణ్, వెంకటేష్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరా మెరుగుపర్చాలి



### అధికారులకు సూచించిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

కూకట్ పల్లి, జూలై 06 (వార్త వేదిక సూర్య) :

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కాలనీలతో పాటు మురికివాడల్లో కూడా తాగునీటి సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా సక్రమంగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కేపీహెచ్‌బీ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) హరిశంకర్‌ను కలిసి పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ పరిధిలోని సఫ్దర్ నగర్, దీన్ దయాళ్ నగర్, మోతీనగర్, 15వ ఫేజ్ ప్రాంతాల్లో కొత్త డ్రైనేజీ పైప్‌లైన్ల నిర్మాణ పనులు చేపట్టాలని, అలాగే మోతీనగర్‌లో కొత్త నీటి నిల్వ సంపు నిర్మించాలని బండి రమేష్ సూచించారు. దీంతో పాటు మురికివాడల్లో నివసించే ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన 20 వేల లీటర్ల ఉచిత తాగునీటి సరఫరా సమర్థవంతంగా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న బండి రమేష్, ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారులు సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ మేనేజర్లు త్రినాథరావు, చంద్రశేఖర్, లక్ష్మయ్యతో పాటు తూము వేణు, సతీష్ రెడ్డి, కృష్ణ రాజ్‌పుత్, రాజేష్, మైఖేల్, ఫణి కుమార్, రజిత, వనజ, మాధవి తదితర అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయవాది డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

### బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్ పల్లి, జూలై 06 (వార్త వేదిక సూర్య) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని విజేత కళాశాల సమావేశ మందిరంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా యువతలో దేశభక్తి, జాతీయ చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మేర యువ భారత్ సభ్యులు, భారతీయ జనతా పార్టీ యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో జన్మించిన ప్రముఖ విద్యావేత్త, జాతీయవాది, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులని తెలిపారు. దేశ సమైక్యత, అఖండ భారత నిర్మాణం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని, దేశ సమగ్రత కోసం ఆత్మబలిదానం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. జమ్మూ--కాశ్మీర్ భారతదేశంలో పూర్తిగా విలీనం కావాలని ఆకాంక్షిస్తూ “ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండవు” అనే నినాదంతో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని



నడిపించిన నాయకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు దేశ సమైక్యతకు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. కేవలం 33 సంవత్సరాల వయస్సులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించి విద్యారంగంలో విశిష్ట సేవలు అందించారని, విద్య, క్రమశిక్షణ, జాతీయతకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని తెలిపారు. యువత ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి దేశాభివృద్ధి, సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విజేత కళాశాల డీన్ నూకరాజు, ప్రిన్సిపాల్ కాత్యాయని, యువ నాయకులు పరశురాం, రేవంత్, కృష్ణ, వెంకటేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## మణికొండ--నెక్నాంపూర్ తాగునీటి అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరపాలి: బీఆర్ఎస్ డిమాండ్

రాజేంద్రనగర్, జూలై 06 ( వార్త వేదిక సూర్య ) :

మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్లలో తాగునీటి పంపిణీలో చోటుచేసుకున్న అక్రమాలు, అసమానతలపై విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖతో సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. కోట్ల రూపాయలతో నిర్మించిన ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లు ప్రారంభమైన నెలలు గడిచినా ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడం ఆందోళనకరమని పేర్కొంది.

అల్కాపూర్ టౌన్‌షిప్ స్పోర్ట్స్ పార్క్, కృష్ణారెడ్డి ఎన్‌క్లేవ్, ఎల్‌ఐసీ కాలనీ, సాయి చంద్ర కాలనీలలో నిర్మించిన ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లను 2025 ఫిబ్రవరి 6న ప్రారంభించినప్పటికీ అవి పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని బీఆర్ఎస్ ఆరోపించింది. కార్తీక్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన “వాక్ ఫర్ వాటర్” కార్యక్రమం అనంతరం జలమండలి జంక్షన్ కనెక్టివిటీ పనులు ప్రారంభించడమే ఈ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొంది. అప్పటి మణికొండ మున్సిపాలిటీ వేసిన హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు, జలమండలి పైప్‌లైన్ల మధ్య సాంకేతిక అసమన్వయం కారణంగా భవిష్యత్తులో లీకేజీలు, తాగునీటి వృథా జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే కొన్ని గేటెడ్ కమ్యూనిటీలకు ట్రంక్ లైన్ల నుంచే నేరుగా బల్క్ కనెక్షన్లు ఇవ్వడం వల్ల వారికి నిరంతర నీటి సరఫరా జరుగుతుండగా, సాధారణ కాలనీలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నాయని ఆరోపించింది.

ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లు ఆలస్యంగా వినియోగంలోకి రావడానికి గల కారణాలు, జంక్షన్ కనెక్టివిటీ పనుల్లో జాప్యం, పైప్‌లైన్ వ్యవస్థల్లో సాంకేతిక లోపాలు, ట్రంక్ లైన్ల నుంచి ఇచ్చిన బల్క్ కనెక్షన్లు, నీటి పంపిణీలో అసమానతలకు బాధ్యులైన



అధికారులు, కాంట్రాక్టర్లు తదితరుల పాత్రపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. అవసరమైతే బదిలీ అయిన లేదా పదవీ విరమణ చేసిన అధికారులను కూడా విచారణ పరిధిలోకి తీసుకోవాలని కోరింది. ప్రజాధనంతో నిర్మించిన మౌలిక వసతులు ప్రతి పౌరునికి సమానంగా ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మణికొండ-- నెక్నాంపూర్ ప్రజలకు న్యాయమైన తాగునీటి సరఫరా అందే వరకు తమ పోరాటం కొనసాగుతుందని పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, జై రామ్, షేక్ ఆరిఫ్, సుమనళిని, కందడ ప్రవీణ్ కుమార్, సుమన్, చెరుకూరి బాలాజీ, శ్యామ్, నగేష్, మనీష్, శ్రీకర్ తదితరులు తెలిపారు.

## హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలి: కౌన్సిలర్ కలాల రాధా సాయిచంద్

కోరుట్ల, జూలై 6 (వార్త వేదిక సూర్య ):

కోరుట్ల పట్టణంలోని 25వ వార్డు మార్కండేయ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ (ాౕ×=) హెల్ప్ డెస్క్ సేవలను వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 25వ వార్డు కౌన్సిలర్ కలాల రాధా సాయిచంద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 8వ తేదీ వరకు కొనసాగనున్న హెల్ప్ డెస్క్‌లో ఓటర్ ఎన్యూమరేషన్ ఫారం నింపే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన సహాయం అందజేస్తామని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు హెల్ప్ డెస్క్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటరు నమోదు ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకోవాలని కౌన్సిలర్ కలాల రాధా సాయిచంద్ కోరారు.

## లక్ష్మీగూడా శ్రీమల్లికార్జున నగర్‌లో ఎస్ఐఆర్‌పై విస్తృత అవగాహన కార్యక్రమం

### - ప్రజలకు వివరాలు అందిస్తూ పత్రాల పరిశీలన చేపట్టిన కాలనీ సంక్షేమ సంఘం

రాజేంద్రనగర్, జూలై 06 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం లక్ష్మీగూడా పరిధిలోని శ్రీమల్లికార్జున నగర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వివరించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆడికే మహేందర్ ఆధ్వర్యంలో ప్రజలు సమర్పించాల్సిన పత్రాలను పరిశీలించి, అవసరమైన సూచనలు అందించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని, గడువులోపు అవసరమైన పత్రాలను సమర్పించి తమ హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా శిరీష సత్తూరు నియామకం

కూకట్ పల్లి, జూలై 06 (వార్త వేదిక సూర్య) :



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా శిరీష సత్తూరు నియామకం అయింది. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ కి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డికి, అలాగే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శిరీష సత్తూరు మాట్లాడుతూ ఈ బాధ్యతను నాకు అప్పగించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నాపై ఉంచిన విశ్వాసానికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, నా రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన ప్రతి నాయకుడు, కార్యకర్త, మిత్రుడు, శ్రేయోభిలాషి, కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే నా రాజకీయ ప్రయాణానికి మార్గదర్శకాలు అని అన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. నాపై విశ్వాసం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సేవలో, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని హామీ ఇస్తున్నాను.

## యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రధానోత్సవం

### కూకట్‌పల్లికి చెందిన వ్యాపారవేత్త మందలపు సాయిబాబు చౌదరి కి డాక్టరేట్ ప్రదానం

కూకట్ పల్లి, జూలై 06 (వార్త వేదిక సూర్య) :

పాండిచ్చేరిలోని కమ్మన్ కళాక్షేత్రంలో నిర్వహించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానోత్సవంలో, హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, వ్యాపారవేత్త మందలపు సాయిబాబు చౌదరి కి డాక్టరేట్ ప్రదానం చేశారు. గత 35 సంవత్సరాలుగా ప్రజా, రాజకీయ రంగాల్లో నిరంతరం ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కరోనా, స్వైన్ ఫ్లూ వంటి మహమ్మారులు, హుద్‌హుద్, తిత్లీ వంటి తుఫాన్లు, వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలిచారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాల్లో బాధితులకు అత్యవసర సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు విద్యా సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం, ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణ, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. వ్యాపార రంగంలోనూ నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ అందుబాటు ధరల్లో గృహాలను నిర్మించి ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. ప్రజాసేవ, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, సేవా తపనను గుర్తించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ సంస్థ మందలపు సాయిబాబు చౌదరి ని డాక్టరేట్‌తో సత్కరించింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవనే జీవిత ధ్యేయంగా కొనసాగిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కి ఈ గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో సముచితమని కొనియాడుతూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం 07, జులై 2026
సంపుటి : 2 సంచిక : 48
Follow:

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో 'అర్ధనగ్న ప్రదర్శన'




### కాంగ్రెస్ 'ప్రజా పాలన' లో పేద విద్యార్థులకు యూనిఫాంలు, నోట్‌బుక్స్ ఇవ్వరా ?

### ఆదిమానవుడిలా ఆకులు కట్టుకుని పాఠశాలకు వెళ్ళాలా.. తాటి ఆకులపై అక్షరాలు రాయాలా ?

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు




**నల్లగొండ బ్యూరో, జులై 6 (వార్తా వేదిక సూర్య )**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులు రోజురోజుకూ రోడ్డున పడుతున్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 'అర్ధనగ్న ప్రదర్శన'తో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమై సుమారు 20 రోజులు గడుస్తున్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇప్పటివరకు కనీసం రెండు జతల యూనిఫాంలు కూడా అందించలేదని మండిపడ్డారు. సరిపడా పాఠ్యపుస్తకాలు లేకుండా విద్యార్థులు ఎలా చదువుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో (హాస్టళ్లలో) విద్యార్థులకు ఇప్పటివరకు ఒక్క నోట్‌బుక్ కూడా పంపిణీ చేయలేదని ధ్వజమెత్తారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను విద్యార్థులు తాటి ఆకులపై రాసుకోవాలా? అని నిలదీశారు. ప్రభుత్వానికి కనువిప్పు కలగాలనే ఉద్దేశంతోనే.. విద్యార్థులు యూనిఫాంలు లేక ఆకులు కట్టుకుని పాఠశాలలకు వెళ్లే పరిస్థితి వచ్చిందని చూపిస్తూ ఈ వినూత్న నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నప్పటికీ, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ఇంత నిర్లక్ష్యం చూపడం తగదని నాగరాజు హితవు పలికారు. తెలంగాణలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను కుదించి 4 వేల పాఠశాలలకు పరిమితం చేయాలని చూడటం.. ప్రభుత్వ విద్యా రంగం నుంచి ప్రభుత్వం తప్పుకోవడమేనని విమర్శించారు.

తక్షణమే పేద, మధ్యతరగతి విద్యార్థుల సమస్యల పై స్పందించి నోట్‌బుక్స్, యూనిఫాంలతో పాటు పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, నాయకులు కుర్ర సైదా నాయక్, కోరే రమేష్, బుడిగ వెంకటేష్, ముస్కు రవీందర్, మారుపాక కిరణ్, జగన్ నాయక్, జగదీష్, లోహిత్, వీరన్న, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థిక పరమైన అంశాల్లో భాగస్వాములు కావడం ద్వారా తమ కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలవవచ్చు

### రిటైర్డ్ ప్రిన్సిపల్, యూత్ ఫర్ సేవా చాప్టర్ అడ్వైసరీ మెంబర్ సుధారాణి

**నల్లగొండ బ్యూరో, జులై 6 (వార్తా వేదిక సూర్య )**

యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ తరగతుల నూతన బ్యాచ్ ఓరియంటేషన్ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ప్రిన్సిపల్ సుధారాణి (యూత్ ఫర్ సేవా చాప్టర్ అడ్వైసరీ మెంబర్) విచ్చేసి, శిక్షార్థులను (ట్రైనీస్) ఉద్దేశించి ప్రసంగించారు. మహిళా సాధికారత గురించి, సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం ఇలాంటి శిక్షణా తరగతులను ఉపయోగించుకోవాలని ఆమె వివరించారు. మహిళలు ఆర్థిక పరమైన అంశాల్లో భాగస్వాములు కావడం ద్వారా తమ కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలవవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా యూత్ ఫర్ సేవా చాప్టర్ కోఆర్డినేటర్ నాగేంద్ర మాట్లాడుతూ... యూత్ ఫర్ సేవా దేశవ్యాప్తంగా చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి అక్కడి ట్రైనీస్‌కు వివరించారు. అలాగే, ఈ శిక్షణా కేంద్రం ట్రైనర్ నాగమణి మాట్లాడుతూ... గతంలో విజయవంతంగా ఐదు బ్యాచ్‌లను పూర్తి చేశామని, అందులో శిక్షణ పొందిన చాలా మంది ప్రస్తుతం సొంతంగా బొటిక్స్ ఏర్పాటు చేసుకున్నారని, మరికొందరు ప్రముఖ బొటిక్స్‌లో పని చేస్తూ ఉపాధి పొందుతున్నారని తెలియజేశారు. ప్రస్తుత బ్యాచ్ శిక్షార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, శిక్షణ పూర్తి అయిన తర్వాత తమ కుటుంబాలకు ఆర్థికంగా ఆసరాగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు.

## ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలోని తన నూతన"విప్ ఛాంబర్ను ప్రారంభించారు

**నల్గొండ టౌన్ జూలై 6 వార్త వేదిక సూర్య**

ఈ కార్యక్రమానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మండలి చైర్మన్ లిగుత్తా సుఖేందర్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ లిగడ్డం ప్రసాద్ కుమార్ , భువనగిరి పార్లమెంట్ సభ్యులు లిచామల కిరణ్ కుమార్ రెడ్డి రాజ్యసభ సభ్యులు లివేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ విప్‌లు లిఅద్దంకి దయాకర్ బల్మూరి వెంకట్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భువనగిరి ఎమ్మెల్యే లికుంభం అనిల్ కుమార్ రెడ్డి , దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక తదితరులు హాజరై వేముల వీరేశం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత సమర్థవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## పసునూర్‌లో ఘనంగా 'జలజీవన్ మిషన్' మహోత్సవం.. ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యం

### -- సర్పంచ్ కాశిమల్ల గోవర్ధన్

**నాంపల్లి, జులై , 06:(వార్త వేదిక సూర్య)**

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం పసునూర్ గ్రామంలో జలజీవన్ మిషన్ మహోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాశిమల్ల గోవర్ధన్ మాట్లాడుతూ గ్రామీణులు ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని వాడుకోవాలని, నీటిని వృధా చేయరాదని అన్నారు. ఇంకుడు గుంతల ద్వారా భూగర్భజలాలను పెంచాలని పిలుపునిచ్చారు. పసునూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో భోజనాల గురించి అడిగి తెలుసుకొని పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాశిమల్ల గోవర్ధన్ గ్రామ సర్పంచ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి , వార్డు సభ్యులు, స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్స్, వార్డ్ మెంబర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇచ్చేవరకు ఆందోళనలు




### టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి

### టియుడబ్ల్యూజె (ఐజేయు ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

**నల్లగొండ బ్యూరో, జులై 6 (వార్తా వేదిక సూర్య )**

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 75 శాతం ఫీజు రాయితీ కల్పించే వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి హెచ్చరించారు. సోమవారం టి యు డబ్ల్యూ జే ( ఐ జే యూ ) ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల కారణంగా జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫీజులు చెల్లించలేక కొందరు విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ఈ అంశంపై గతంలో జిల్లా విద్యాశాఖాధికారికి, కలెక్టరేట్‌లో వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కోసంసర్క్యులర్లు జారీ చేసిన నేపథ్యంలో, నల్లగొండ జిల్లాలో కూడా 75 శాతం ఫీజు రాయితీ అమలు చేసేలా వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన అదనపు కలెక్టర్ సుసింధ్రావును పిలిపించి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పరమేష్, ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మాదారి యాదగిరి,

అశ్వక్ అహ్మద్, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు మదన చారి, ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ,గంగాధర వెంకటేశ్వర్లు, వీడియో గ్రాఫర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్కే సలీం,

జర్నలిస్టులు, నాయకులు ఎండి. సయ్యద్,

జిల్లా యాదయ్య, కత్తుల యాదగిరి, చంద్రశేఖర్,పూర రమేష్, రాంప్రసాద్,గుడిపాటి శ్రీనివాస్, సందీప్, సోమశేఖర్అ,శోక్ కుమార్, డి ,ఎస్ యాదవ్,బందేలస్వామి, బజరంగ్, ఖుద్దూస్ , ఎండి షరీఫ్ , ఎండి ఆసిఫ్, చింత యాదయ్య, యాదగిరి, కొండ స్వామి, రాంప్రసాద్, శంకర్,తరకొప్పుల శంకర్, ఎండి జుబేర్,బోగారి రామకృష్ణ , అబ్దుల్ రహీం, దేవరాపల్లి మహేందర్రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలల్లో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలి

### సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి జూలై 06(వార్త వేదిక సూర్య)**

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం సిపిఐ ఎం నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నాంపల్లి ఉన్నత పాఠశాల లో ఉన్న సమస్యలని సిపిఐ(ఎం) బృందం విద్యార్థులని ఉపాధ్యాయులని అడిగి సమస్యలు పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల నరకావస్తువున్న ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా విద్యని నిర్లక్ష్యం చేస్తూన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వమని మండిపడ్డారు ప్రభుత్వ స్కూలు ప్రారంభించి రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు డ్రెస్సులు ఇవ్వలేదని అన్నారు కాంటిజన్ ఫండ్స్ కేటాయించాలని ఆయన అన్నారు

ఉన్నత పాఠశాలలో బాయ్స్ టాయిలెట్స్ పైపులైను పగిలి బయట నుండి వృధా నీరు చేరి దుర్భర వాసన వస్తున్న గ్రామ పంచాయతీ అధికారికి చెప్పిన ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని వర్షాకాలం కారణంగా నీరు ఎక్కువై మలమూత్రాలు చేరి భరించలేని దుర్వాసన వస్తుందని వారన్నారు ఈగలు దోమలు చేరుతున్నాయని సమస్యలు తర్వాత గతను పూర్తి చేయాలని ఆయన అన్నారు గత సంవత్సరానికి ఇప్పటికీ పోలిస్తే విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని అన్ని తరగతులకు బోధించే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు 22 మంది ఉన్న విద్యార్థిని విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు డిజిటల్ క్లాస్ ఉన్న మరియు డిజిటల్ రూమ్ ఉన్న విద్యార్థులు కంప్యూటర్లు ఉన్నాయి కానీ కోచింగ్ ఇచ్చే టీచర్ లేరు



కంప్యూటర్లు ఉపయోగం లేకుండా ఉన్నాయి అని అన్నారు క్లాస్ రూముల వెనకాల చెట్లు విపరీతంగా చెత్తాచెదారం ఉందని స్కూల్ మొత్తం పరిశుభ్రంగా ఉంచడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు కోతుల బెడద తీర్చాలని ఆయన తెలిపారు

తరగతుల ప్రారంభ దశలోనే ఉన్నది కనుక ఇప్పటికైనా అధికారులు ఉన్నతశాల పాఠశాల బలోపితానికి కృషి చేయాలని ఆయన తెలియజేశారు డ్రెస్సులు పుస్తకాలు ఇచ్చారా అని హెచ్ఎం అజయ్ కుమార్ గారిని అడగగా పుస్తకాలు ఇచ్చాము కానీ డ్రెస్సులు ఇంకా రాలేదు అని ఆయన తెలియజేశారు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు పాఠశాలల సందర్శించి సమస్యలు పరిష్కరించే దిశగా ఆలోచించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు వెనక భాగంలో ఉన్న ప్రహరీ గోడ పగిలి ప్రమాద దశలో ఉందని అది చేయించాలని వారు నీళ్లని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు తక్షణమే బడిలో మొత్తం శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలియజేశారు మధ్యాహ్న భోజనాన్ని మరింత బలోపేతం చేసి పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడాలని వారు కోరారు మండల వ్యాప్తంగా ఉన్న బడుల్లో మౌలిక వసతుల విద్య పైన ప్రభుత్వ నిర్లక్ష్యం పైన ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు లిఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య పెరుమళ్ళ రాజు వెంకటయ్య ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ టౌన్ జూలై 6 వార్త వేదిక సూర్య**

నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను ఓర్పుగా విన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 63 మంది బాధితులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి కేసుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు భూమి వివాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత వ్యవహారాలు, దాడులు, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారించి, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీస్ శాఖను ఆశ్రయించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

## కె.జి.బి.వి గుర్రంపోడు లో ఎం.పి.హెచ్.డబ్ల్యూ సీట్ల ఖాళీలు

**నల్లగొండ బ్యూరో, జులై 6 (వార్తా వేదిక సూర్య )**

2026 -27 విద్యాసంవత్సరానికి గాను మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి విద్యా సంవత్సరం కు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఎం.పి.హెచ్.డబ్ల్యూ) కోర్సు ను ప్రారంభించుటకు ప్రభుత్వం స్వీకారం చుట్టిందని ప్రత్యేక అధికారిణి డి. విజయ శ్రీ తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన వారు (ఎం.పి.హెచ్.డబ్ల్యూ) కోర్సు లో చేరవచ్చు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ కోర్సు కోసం 40 సీట్స్ మాత్రమే ఉన్నాయని, ఇందుకోసం విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా ఎం.పి.హెచ్.డబ్ల్యూ కోర్సు ను బోధించటానికి తాత్కాలిక పద్ధతిలో నర్సింగ్ - (1 పోస్ట్ ) గెస్ట్ అధ్యాపకులుగా పని చేయటానికి మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు, అభ్యర్థులు ఎం.ఎస్.సి నర్సింగ్ చేసి ఉండి, లేదా బీఎస్సి నర్సింగ్ చేసి, 10 సంవత్సరాల అనుభవం కలిగిన మహిళలు గెస్ట్ అధ్యాపకులుగా పని చేయటానికి జులై 9 వ తేదీ వరకు కె.జి.బి.వి గుర్రంపోడు లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.



## ప్రగతి కాలనీ నుంచి బృందావన్ కాలనీ వరకు నిత్యం మంచినీటి వృథా

### - జలమండలి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన కరువు : డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్

**రాజేంద్రనగర్, జులై 06 ( వార్త వేదిక సూర్య ) :**

కాటేదాన్ డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీ రాఘవేంద్ర ఆసుపత్రి నుంచి బృందావన్ కాలనీ వరకు మంచినీటి పైప్‌లైన్ లీకేజీ కారణంగా ప్రతిరోజూ వేలాది లీటర్ల మంచినీరు వృథా అవుతోందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి సరఫరా ప్రారంభమైన ప్రతిసారీ రోడ్డుపై నీరు ప్రవహిస్తూ వృథా అవుతుండటంతో విలువైన తాగునీరు నష్టపోవడమే కాకుండా, ప్రజలు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు జలమండలి అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు సమస్యను తాత్కాలికంగా పరిశీలించినా, లీకేజీని పూర్తిస్థాయిలో నివారించకపోవడంతో ప్రతి రోజు ఇదే పరిస్థితి పునరావృతమవుతోందని తెలిపారు. రోడ్డుపై నిరంతరం నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని, పారిశుద్ధ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. ఒకవైపు ప్రజలకు తాగునీటి కొరత ఏర్పడుతుంటే, మరోవైపు విలువైన మంచినీరు ఇలా వృథా కావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

ఈ సమస్యపై స్పందించిన బీజేపీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను జలమండలి అధికారులు వెంటనే గుర్తించి, ప్రగతి కాలనీ రాఘవేంద్ర ఆసుపత్రి నుంచి బృందావన్ కాలనీ వరకు ఉన్న పైప్‌లైన్ లీకేజీని శాశ్వతంగా మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. ఇకపై మంచినీటి వృథా జరగకుండా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన కోరారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు చిరస్మరణీయం: సీనియర్ జర్నలిస్ట్ వెంకటేష్

**రాజేంద్రనగర్, జులై 06 ( వార్త వేదిక సూర్య ) :**

భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయానికి జీవితాంతం అంకితమైన మహానేత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ వెంకటేష్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల బలోపేతం కోసం చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఎన్నో పదవులు చేపట్టినా నిరాడంబరతను, ప్రజాసేవను విడిచిపెట్టని మహానేతగా ఆయన నిలిచారని కొనియాడారు. నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.

## చిలుకూరు గ్రామంలో వార్డులలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు అధికారులు

**మొయినాబాద్ మున్సిపాలిటీ జులై 06 (వార్త వేదిక సూర్య )**

మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు , మరియు కౌన్సిలర్స్ సదువు శ్రీలత రాంచందర్ గారు,కల్లెంల జగపతి ,గునుగుర్తి శిరీష కిరణ్ , గౌర యాదగిరి గార్లతో కలసి చిలుకూరు గ్రామ పరిధిలోని 01,19,20,21 మరియు 22 వార్డులలో తిరిగి పారిశుధ్యం, మంచినీటి సరఫరా వంటి విషయాల గురించి గ్రామస్తులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు గ్రామస్తులు మాట్లాడుతూ మా కాలనీలలో సీ.సీ. రోడ్లు, డ్రైనేజీ వంటి పారిశుధ్యం, మంచినీటి సరఫరా వంటి సమస్యలు ఉన్నాయని చెప్పడంతో సానుకూల స్పందించి అతి త్వరలో సమస్యలు లేకుండా అభివృద్ధి పనుల మంజూరి చేయిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## సివిల్ సప్లై హమాలీ కార్మికుల సభలో పాల్గొన్న కేటీఆర్.

**తెలంగాణస్టేట్ బ్యూరో, జులై 6, వార్త వేదిక సూర్య.**

మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్‌లో హాల్ -1 లో సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సభకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న హమాలీ కార్మికుల సేవలు అమూల్యమైనవని అన్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కష్టపడి ప్రజలకు అవసరమైన సరుకుల సరఫరాలో హమాలీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. హమాలీ కార్మికుల సంక్షేమం, భద్రత, జీవనోపాధి మెరుగుదలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, వారి అభ్యున్నతికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు హమాలీ శ్రీనివాస్, భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి క్యామ మల్లేశం, మల్కాజ్ గిరి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్టీయు నాయకులు రాము, బాబు యాదవ్, హమాలీ సంఘం నాయకులు, కార్మికులు, మాజీ కార్పొరేటర్ లు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

**- మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం జులై 6 వేదిక సూర్య :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం సార్లరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోతుబండ తండాలో, ఫోర్త్ సిటీ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని రైతులకు మద్దతుగా బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని,మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, అన్నారు.మాట్లాడుతూ, రైతులు నష్టపోకుండా సర్వే చేసి రైతులను న్యాయం చేయాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు, అభివృద్ధి పేరుతో రైతు భూమిని తీసుకుంటే, న్యాయమైన నష్టపరిహారం వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, తదుపరి కార్యక్రమంలో మంగల్లి గడ్డ తండా





రైతులు ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచులు. ప్రవీణ్ నాయక్,గోవర్ధన్ నాయక్,పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ నరసింహా రెడ్డి, మన్నే జయేందర్ ముదిరాజ్, సురసాని సురేందర్ రెడ్డి, దేవరశెట్టి చంద్రశేఖర్, మేఘనాథ్ రెడ్డి, తాంద్ర ఇందిరా దేవేందర్, కాకి ఇందిరాదశరథ ముదిరాజ్,దామోదర్ గౌడ్, ప్రకాష్ రెడ్డి, పొట్టి ఆనంద్, దేవీలాల్, బ్రాహ్మణపల్లి జ్యోతి చంద్రశేఖర్, గుండాల సురేష్, పొన్నం అంజయ్య, బేగర్ కంచ సర్పంచ్ వెంకటేష్ నాయక్, ఉప సర్పంచ్ శివ ముదిరాజ్, కురుమిద్ద గ్రామం సర్పంచ్ నీలం శ్రీవిద్య - శ్రీరాములు ముదిరాజ్, తేరేటి రాజు ముదిరాజ్, కాకి రవీందర్ ముదిరాజ్, అరుణ్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి అండగా 'స్వామి వివేకానంద ఫౌండేషన్'

**- కాటేపల్లిలో ఆర్థిక సాయం అందజేత**



**మోటకొండూరు/జులై 6 (వార్త వేధిక సూర్య):-** ఇటీవల ఆకస్మికంగా మరణించిన కాటేపల్లి గ్రామానికి చెందిన యువకుడు గంధమల్ల పాండు కుటుంబానికి 'స్వామి వివేకానంద ఫౌండేషన్' బాసటగా నిలిచింది. కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఫౌండేషన్ సభ్యులు సోమవారం రూ. 14,000 నగదు ఆర్థిక సహాయంతో పాటు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువకుడు చిన్న వయసులోనే మనందరినీ విడిచి వెళ్లడం అత్యంత బాధాకరమన్నారు. ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ఆ కుటుంబానికి ప్రసాదించాలని కోరుకున్నారు. స్వామి వివేకానంద ఫౌండేషన్ తరఫున ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో స్వామి వివేకానంద ఫౌండేషన్ చైర్మన్ వల్లాల మహేష్ యాదవ్, సభ్యులు భూరెడ్డి జనమేజయ రెడ్డి, పచ్చిమట్ల హరికృష్ణ, దాసం నాగరాజు, వల్లాల నరేష్ యాదవ్, బండ రాజు, గంధమల్ల శ్రీనివాస్, సాయి కిరణ్ తదితరులతో పాటు మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బైకును ఢీ కొట్టిన పాల వ్యాను

**- శ్రీశైలం హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం**
**- ఒకరు మృతి, ఒకరికిగాయాలు**









**మహేశ్వరం జులై 6 వార్త వేదిక సూర్య** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దెబ్బడగూడ గేట్ సమీపంలో, శ్రీశైలం హైవేపై, మయూరి ఫీడ్ కంపెనీ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది, మైసిగండి మైసమ్మ అమ్మవారి దర్శనం ముగించుకుని, హైదరాబాద్ ఎల్బీనగర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు హోండా యూనికాన్ మోటార్ సైకిల్పై హైదరాబాద్ కు వెళ్తున్న సమయంలో, కడ్తాల్ వైపు నుంచి వస్తున్న పాల ట్యాంకర్ ( టీఎస్ 05 యుసి 7771) అతివేగంగా, ద్విచక్ర మోటార్ బైకును వెనుక నుంచి ఢీకొట్టింది,ఈ ప్రమాదంలో యలగండుల సాయి కృష్ణ (32) అక్కడికక్కడే మృతి చెందగా, ఆయనతో ప్రయాణిస్తున్న పతిపాక సాయి కిరణ్,(31)కు చేతులు, కాళ్లపై గాయాలయ్యాయి, సంఘటన విషయము తెలుసుకున్న కందుకూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటన పరిశీలించిగా ఒకరు మృతి చెందారు, మరొకరికి గాయాలయ్యాయి సంఘటన స్థలన మృతి చెందిన యాల గండుల సాయి కృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు, మరొకరిని మెరుగైన వైద్యం కోసం తరలించారు,మృతుడి భార్య యలగండుల మైత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కందుకూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన పాల ట్యాంకర్ డ్రైవర్పై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్న కందుకూరు పోలీసులు.

# ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-** మూటకొండూరు మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల నాయకులు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చిర రవీందర్, గాజుల బాలరాజు గౌడ్, పల్ల జితేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్గ అశోక్, మండల ఉపాధ్యక్షులు గడ్డం రమేష్, మండల కార్యదర్శి పేరబోయిన నరేష్ పాల్గొన్నారు. వీరితో పాటు బూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్, క్రాంతి కుమార్, గణేష్, బల్ధా నర్సింహులు, వార్డు మెంబర్ ఆవ్రెడీ నాగరాజు, పార్టీ నాయకులు శనిగరం ప్రదీప్, భూమండ్ల మురళి, వంశీ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణా చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన శ్రీ పెండెం లక్ష్మీనారాయణ




**రామన్నపేట జూలై 07, (వార్త వేదిక సూర్య ) :** దండుమల్కాపూర్ శ్రీ అందోల్ మైసమ్మ తల్లి దేవస్థానం పరిధిలో జరిగిన రాష్ట్రకమిటీ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాపోలు వీరమోహన్ నియామక ఉత్తర్వులు అందించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం వారి సమస్యల సాధనలో ముందంజలో ఉండాలని రాష్ట్ర అధ్యక్షులు సూచించారు. కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు బూరుగు వెంకటేశం,కోశాధికారి జెల్ల రఘు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100కు పైగా కొత్త అడ్మిషన్లు

**- ప్రభుత్వ విద్యా విధానాల విజయమన్న ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్**



**ఆత్మకూరు (ఎం), జూలై 06, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం

రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విద్యా సంస్కరణల వల్ల ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని, అందుకు ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒక నిదర్శనమని ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ పేర్కొన్నారు. ప్రస్తుత 2026-2027 విద్యా సంవత్సరానికి గాను ఈ పాఠశాలలో రికార్డు స్థాయిలో 100 మందికి పైగా విద్యార్థులు కొత్తగా చేరడం చాలా గర్వకారణమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల వైపు చూడటానికి వెనుకాడిన పరిస్థితి నుండి, ఈరోజు తల్లిదండ్రులు స్వచ్ఛందంగా తమ పిల్లల్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పిస్తున్నారంటే అది ప్రభుత్వ విద్యా విధానాల విజయమేనని అన్నారు. ప్రభుత్వం సమయానికి అందిస్తున్న ఉచిత పుస్తకాలు, దుస్తులు, సన్న బియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం మరియు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన వల్లే పేద, మధ్యతరగతి ప్రజల్లో ఈ నమ్మకం పెరిగిందని స్పష్టం చేశారు. ఈ రికార్డు స్థాయి చేరికలకు కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా యంత్రాంగానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదే సమయంలో, పిల్లల్ని సొంత బిడ్డల్లా చూసుకుంటూ నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ.. వారి కష్టమే ఈ విజయానికి మూలమని కొనియాడారు. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడానికి ఎన్ఎస్యూఐ తరపున పూర్తి సహకారం ఉంటుందని లోడి మహేష్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# మున్సిపాలిటీకి మంజూరైన 15 కోట్ల టెండర్లను రద్దు చేయాలి

**- మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంకన్న గుప్తా**



**మోత్కూరు, జూలై 06 ( వార్తా వేదిక సూర్య ):** మున్సిపల్ ఎన్నికల ముందు మోత్కూరు మున్సిపల్ కు 15 కోట్ల రూపాయలు మంజూరైయ్యారని ,ఆ నిధులతో అభివృద్ధి చేద్దామని అనుకున్నామని మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తర్వాత పాత నిధులను రద్దు చేయాలని తీర్మానం చేసినట్లు మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో ఏ టెండర్ వేసిన నూతన పాలకవర్గం ఆమోదం తోనే జరగాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జూన్ 29న మోత్కూరు మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయలతో వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు తెలియకుండా మున్సిపల్ కమీషనర్ కొత్తగా టెండర్ వేశారని, తమకు తెలియకుండా ఎందుకు టెండర్ వేశారని అడిగితే మీకెందుకు చెప్పాలని ఎదురు దాడి చేస్తున్నార న్నారు. ఇదే విషయంపై మున్సిపల్ కార్యాలయం లో సోమవారం మాట్లాడుకుందామని రమ్మంటే రాలేక కుంటి షాకులు చెప్పి తప్పించుకున్నారన్నారు. ఎన్నికల ముందు తమ వార్డులలో మోరీలు, సీసీ రోడ్లు వేయిస్తామని ప్రజల హామీ ఇచ్చామని,ఇక్కడ మున్సిపల్ కమీషనర్ ఈ నిధులకు కౌన్సిలర్లకు తెలియకుండా సింగిల్ టెండర్ వేశారని ఈ టెండర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 1న నూతన బాధ్యతలు చేపట్టిన ఈ కమీషనర్ వచ్చేనాటికి 1.27 కోట్ల రూపాయలు మున్సిపల్ బడ్జెట్ లో నిధులు జమ ఉన్నాయని, ఇప్పటికే 45 నుంచి 50 లక్షలు దాకా తమ ఇస్తానుసారంగా ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ అకౌంటెంట్ ఇవ్వాలని తాము గత కమీషనర్ సతీష్ కుమార్, ప్రస్తుత కమీషనర్ నర్సయ్య లను అడిగితే ఇవ్వడం లేదన్నారు. కౌన్సిలర్లకు తెలియకుండా ఎందుకు చైర్ పర్సన్ భర్త మున్సిపల్ కమీషనర్ లతో కలిసి దొంగ చాటున టెండర్లు వేస్తున్నారని చైర్ పర్సన్ భర్త వ్యవహార శైలీ బాగా లేదన్నారు. పాలకవర్గానికి తెలియకుండా టెండర్లు వేయడాన్ని త్రీవంగా ఖండిస్తున్నామన్నారు. నూతన కమిషనర్ బాధ్యతలు చేపట్టి 40 రోజులు కావోస్తున్న పాలకవర్గం మీటింగ్ పెట్టలేదని, ఈ విషయాన్ని పదే పదే గుర్తు చేసినప్పటికీ మౌనమే సమాధానంగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మున్సిపాలిటీలో ఇంకా గత పాలకవర్గం చెప్పినట్లే నడుస్తుందని ఆరోపించారు. ఈ 15 కోట్ల టెండర్ విషయంపై మున్సిపల్ చైర్ పర్సన్ అడిగితే టెండర్ వేస్తే ఏమౌవుతుందని అంటున్నారని, కౌన్సిలర్లకు తెలియకుండా ఈ దొంగ పనులు ఏమిటని ప్రశ్నించారు. మున్సిపల్ అభివృద్ధికి ఎమ్మెల్యే, ఎంపీతో కలిసికట్టుగా చేయడానికి సిద్ధంగా ఉన్నామని..తమకు తెలియకుండా టెండర్లు వేస్తే పూర్తిగా వ్యతిరేకిస్తామన్నారు. నూతన మున్సిపల్ కమీషనర్ హైదరాబాద్ నుండి మోత్కూరు వస్తున్నారని, అది కూడా ఏ సమయంలో వస్తున్నారో వెళ్తున్నారో తెలియడం లేదని.అలా అయితే మున్సిపల్ లో నెలకొన్న సమస్యలు ఏలా తెలుస్తాయని ప్రశ్నించారు. బి.ఆర్.ఎస్. కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో కొత్త టెండర్లు కౌన్సిలర్లకు తెలియకుండా తీసుకవచ్చి మెయిన్ రోడ్లు పార్కులకు మరమ్మతులు చేయుటకు కమీషనర్ , చైర్ పర్సన్ లు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కు మంజూరైన ఏ నిధులైన అన్ని వార్డులలో సమానంగా కేటాయిస్తే తాము సంపూర్ణంగా మద్దతు తెలుపుతామని తెలిపారు. ఈ 15 కోట్ల రూపాయల విషయంలో కౌన్సిలర్ ల అందరితో చర్చించాలని, అలా చర్చించిన పక్షంలో తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మొట్టమొదటిసారిగా గెలిచిన తాము కొన్ని చిన్నచిన్న చేశామని....ఆ బిల్లులు కూడా చెక్కులు ఇవ్వడానికి డబ్బులు లేవనడం దారుణన్నారు. అనంతరం ఈ విషయంపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ భాస్కర్ రావు కు వినతి పత్రాన్ని అందజేశారు..ఈ సమావేశంలో కౌన్సిలర్లు కారు పోతుల వెంకన్న గౌడ్, కురిమిళ్ళ ప్రమీల,మెంట రమణ, సుల్తాన్ స్వామి,బీసు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
|| మంగళవారం ||
జులై 7, 2026
సంపుటి : 2, సంచిక : 48
Follow:




# భూసేకరణ ముడి వీడేనా?..

# కాల్వల పనుల్లో కదలని అడుగులు!

**రామన్నపేట జులై 6 (వార్త వేదిక సూర్య)**

గోదావరి జలాలతో రామన్నపేట మండలాన్ని సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువల నిర్మాణ పనులు భూసేకరణ సమస్యలతో ముందుకు సాగడం లేదు. భారీ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయినా, చివరి దశలో ఉన్న కొద్ది కిలోమీటర్ల కాలువలు, కొన్ని ఎకరాల భూసేకరణ, కోర్టు కేసులు, పరిహారం చెల్లింపుల్లో జాప్యం కారణంగా నిలిచిపోవడంతో వేలాది ఎకరాల ఆయకట్టుకు నీరు అందడం లేదు. ఫలితంగా రైతులు బోరుబావులపై ఆధారపడి సాగు చేస్తూ ప్రతి ఏడాది అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. వ్యవసాయాధారిత మండలమైన రామన్నపేటలో కాలువల పనులు పూర్తయితే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగి రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే అవకాశం ఉ న్నప్పటికీ, పరిపాలనా నిర్ణయాల్లో జాప్యం ప్రాజెక్టు లక్ష్యాలను దూరం చేస్తోందని రైతు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

### ఎక్కడ నిలిచిపోయాయి పనులు?

### సిరిపురం--వెల్లంకి మధ్య పిలాయిపల్లి కాలువ

పిలాయిపల్లి కాలువ నిర్మాణంలో అత్యంత కీలకమైన సిరిపురం--వెల్లంకి పరిధిలో సుమారు 18 నుంచి 22 ఎకరాల భూసేకరణ ఇంకా పూర్తి కాలేదు. కొందరు రైతులు మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తుండగా, మరికొన్ని సర్వే నంబర్లు కోర్టు వివాదాల్లో ఉండటంతో కాలువ తవ్వకాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ ఒక్క అడ్డంకి వల్ల దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం నిలిచిపోతోంది. ఇస్కిల్ల--జనంపల్లి వద్ద ధర్మారెడ్డిపల్లి కాలువ ధర్మారెడ్డిపల్లి కాలువ లైనింగ్, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణానికి అవసరమైన సుమారు 12 ఎకరాల భూమి ఇంకా సేకరించాల్సి ఉంది. చిన్న, సన్నకారు రైతులకు సరైన పునరావాసం, ప్రత్యామ్నాయ ప్యాకేజీలు లేకపోవడంతో వారు భూములు అప్పగించేందుకు ముందుకు రావడం లేదని తెలుస్తోంది.

### కక్కిరేణి--ఉత్తటూరు ప్రాంతం

పాతరాచ కాలువ వెడల్పు పెంపు, కట్టల బలోపేతానికి అవసరమైన సుమారు 8 ఎకరాల భూమి భూసేకరణ ఇంకా పూర్తికాలేదు. పునరావాస చట్టం ప్రకారం అవార్డులు జారీ కాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు.

### కొన్ని ఎకరాల కోసం వేల ఎకరాలకు నీరు దూరం

వ్యవసాయ నిపుణుల అంచనా ప్రకారం మొత్తం భూసేకరణ అవసరం పెద్దది కాదు. కేవలం 40 నుంచి 45 ఎకరాల భూమి సమస్య పరిష్కారమైతే కాలువల నిర్మాణం పూర్తవుతుంది. దీంతో సుమారు 8 వేల నుంచి 10 వేల ఎకరాల అదనపు సాగుకు నీరు అందే అవకాశం ఉంది.

### ఏ గ్రామానికి ఎంత లాభం?

కాలువల నిర్మాణం పూర్తయితే అదనంగా సాగులోకి వచ్చే విస్తీర్ణం ఇలా ఉంటుందని అంచనా. గ్రామం అదనపు సాగు విస్తీర్ణం

వెల్లంకి 1,500--1,800 ఎకరాలు
సిరిపురం 1,400--1,600 ఎకరాలు
రామన్నపేట పరిసరాలు
1,200--1,500 ఎకరాలు
కొమ్మాయిగూడెం
800--1,000 ఎకరాలు
జనంపల్లి
900--1,100 ఎకరాలు
ఇస్కిల్ల
1,000--1,200 ఎకరాలు
ఉత్తటూరు
600--800 ఎకరాలు
కక్కిరేణి
600--1,000 ఎకరాలు

**మొత్తం లబ్ధి:** సుమారు 8,000 నుంచి 10,000 ఎకరాల కొత్త ఆయకట్టు. పంటల సరళిలో విప్లవాత్మక మార్పుప్రస్తుతం ఈ ప్రాంత రైతులు ప్రధానంగా బోరుబావులు, వర్షాధార సాగుపైనే ఆధారపడుతున్నారు. పత్తి, ఆముదం, జొన్న, సజ్జ, ఇతర ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేస్తున్నారు.





### కాలువల ద్వారా నీరు అందుబాటులోకి వస్తే...

వరి సాగు గణనీయంగా పెరుగుతుంది.
వేరుశనగ సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. కూరగాయల సాగు విస్తరిస్తుంది.
మామిడి, జామ, బత్తాయి వంటి తోటపంటలు పెరుగుతాయి. ఏడాదికి రెండు పంటలు పండించే అవకాశం ఉంటుంది.
రైతుల ఆదాయం పెరగడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. భూగర్భ జలాలపై తగ్గనున్న ఒత్తిడి రామన్నపేట మండలంలో ప్రతి ఏడాది వందలాది కొత్త బోర్లు వేస్తున్నా నీటి మట్టం క్రమంగా పడిపోతోంది. ఒక్కో బోరు కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న రైతులు ఆశించిన ఫలితం పొందలేక అప్పుల పాలవుతున్నారు. కాలువల ద్వారా సాగునీరు అందితే భూగర్భ జలాల వినియోగం తగ్గి, బోర్లపై ఆధారపడాల్సిన అవసరం కూడా తగ్గుతుంది.

### రైతుల డిమాండ్ ఇదే...

రైతులు, రైతు సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్న ప్రధాన అంశాలు: భూసేకరణ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి.
మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం వెంటనే చెల్లించాలి.
కోర్టు వివాదాల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి.
పెండింగ్ కాలువ పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి .
పనుల పురోగతిపై ప్రతి నెల సమీక్ష నిర్వహించాలి.
అధికారుల చొరవే పరిష్కారం
ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తే కొద్ది నెలల్లోనే పెండింగ్ భూసేకరణ పూర్తయ్యే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిహారం పంపిణీ, కోర్టు కేసుల పరిష్కారం, నిర్మాణ పనులను వేగవంతం చేస్తే దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రామన్నపేట రైతాంగం కల నెరవేరుతుంది.

### ముగింపు

కేవలం కొన్ని ఎకరాల భూమి సమస్య పరిష్కారం కాకపోవడంతో వేల ఎకరాల భూమి నీటి కోసం ఎదురుచూస్తోంది. ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువలు పూర్తయితే రామన్నపేట మండల వ్యవసాయ ముఖచిత్రం పూర్తిగా మారే అవకాశం ఉంది. భూసేకరణ ముడి వీడి, పెండింగ్ పనులు పూర్తి అయితేనే గోదావరి జలాలు పొలాలకు చేరి రైతుల జీవితాల్లో నిజమైన సస్యశ్యామలాన్ని తీసుకురాగలవు.

# బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**రామన్నపేట జూలై 07, (వార్తా వేదిక సూర్య ) :** భారత మాజీ ఉప ప్రధాని, దళితుల మహానేత డా. బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో రహదారి బంగ్లా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ... డా. బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి, సమాజంలోని అణగారిన వర్గాలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మహమ్మద్ అక్రమ్, బండ అంజిరెడ్డి, బొడ్డు శంకరయ్య, మహమ్మద్ రిజ్వాన్, కేశవదాసు, ఉదయ్, మహమ్మద్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ఎస్ఐగా సతీష్ గోపాతి బాధ్యతల స్వీకరణ



**రామన్నపేట, జూలై 6 (వార్త వేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా సతీష్ గోపాతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నల్గొండ సీఎస్‌లో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై రామన్నపేట పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ దూగుంట్ల నాగరాజు స్థానంలో సతీష్ గోపాతిని నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఆయన సమావేశమై, ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసింగ్ అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ రోడ్డు పనులు ప్రారంభం



**మోత్కూరు, జూలై 06 ( వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ రోడ్డు గత ఏడాది వర్షాలకు వన్ సైడ్ పూర్తిగా కృంగిపోయింది. ఈ రోడ్డు పనులు చేపట్టాలని అనేక ఆందోళనలో భాగంగా సోమవారం సూర్యాపేట ఇరిగేషన్ శాఖ ఈఈ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ ట్యాంక్ బండ్ రోడ్డు పనులు జరుగుతున్నందున ఆర్టీసీ బస్సులు లారీలు డీసీఎం (పెద్ద వాహనాలు ) ఇటువైపు నుండి రాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ రూట్ నుండి వచ్చే బస్సులు మండలంలోని పాటిమట్ల ఎక్స్ రోడ్ నుండి అనాజీపురం గ్రామం మీదుగా మోత్కూరు కొత్త బస్టాండ్ కు చేరుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇరిగేషన్ శాఖ అధికారులు ఉన్నారు.




# బీసు సోములు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- సిపిఐ జిల్లా.కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

**మోత్కూరు, జూలై 06 ( వార్తా వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు బీసు సోములు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోములు 9వ వర్ధంతి పురస్కరించుకొని సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో టెలిఫోన్ ఎక్స్చేంజి కార్యాలయం వద్ద సోములు స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఐ జెండా ఎగర వేశారు ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సోములు చిన్ననాటి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడై యువజన సంఘం లో మోత్కూరు తాలూకా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి ఆనాటి పరిస్థితుల్లో యువతరం ఎదుర్కొంటున్న సమస్యలపై గుండాల ఆత్మకూరు (ఎం), మోత్కూరు అడ్డగూడూరు ప్రాంతాల నుండి యువతను చైతన్యం చేసి అనేక పోరాటాల నిర్వహించారని పేర్కొన్నారు. అదే విధంగా గీతా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై బొమ్మగాని ధర్మభిక్షం నాయకత్వంలో ఈ తాలూకా ప్రాంతంలో గీతా కార్మికులను ఏకం చేసి గీతా కార్మికులకు అడ్డ పనులు రద్దు చేయాలని నిర్వహించిన పోరాటంలో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు గీత పనివారాలసంఘం రాష్ట్ర స్థాయి నాయకుడిగా వరకు ఎన్నో పదవులు నిర్వహించి ఈ ప్రాంతంలో గుర్తింపు పొందిన గొప్ప నాయకుడని అన్నారు ఆరున్న రామచంద్రారెడ్డి కట్కూరి రామచంద్ర రెడ్డి గుర్రం యాదగిరి రెడ్డి కొనతం బక్కారెడ్డి ల నాయకత్వంలోఅడ్డగూడూరులో మాజీ మంత్రి పురుషోత్తం రెడ్డి ఆక్రమించుకున్న 630 ఎకరాల లో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన భూ పోరాటంలో సోములు కీలకపాత్ర పోషించారని తెలిపారు సోములు ఆశయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జెల్ది రాములు, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ గీతా పనివారాల సంఘం జిల్లా



అధ్యక్షులు చాపల అంజయ్య ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుషిపాక నర్సింహా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి జిట్టా రాములు, ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి మొగుళ్ళ శేఖరరెడ్డి సిపిఐ మండల సహాయ కార్యదర్శి పులకరపు మల్లేష్ సిపిఐ పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య ఏఐటీయూసీ మండల కార్యదర్శి జంగ నర్సింహ్మా బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పెండెం వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు పోచం కన్నయ్య తాడూరి లక్ష్మీనర్సయ్య గొలుసుల యాదగిరి నిలిగొండ అశోక్ చేతరాశి సత్తయ్య, బీసు సోములు సతీమణి బీసు సుగుణమ్మ కడమంచి భాష కడమంచి సాయి ,మహిళ సమాఖ్య నాయకురాలు జంపాల జయమ్మ.తదితరులు పాల్గొన్నారు.

# సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేపట్టాలి




**మోత్కూరు, జూలై 06 ( వార్త వేదిక సూర్య):** సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం వల్ల మొక్కల జనసాంద్రత పెరిగి సమర్థవంతమైన పోషక నిర్వహణ ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వడ్డేమాన్ కీర్తి అన్నారు. సోమవారం మండలంలోని అనాజీపురం రైతు వేదికలో కపాస్ కాంతి మిషన్ అధిక సాంద్రత పద్ధతి ద్వారా ప్రతిసాగును ప్రోత్సహించేందుకు రైతులకు ఉ చితంగా పత్తి విత్తనాల ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి వినియోగ సామర్థ్యం సమగ్ర పురుగు తెగుళ్ల యజమాన్యం కలుపు నియంత్రణ, శాస్త్రీయ సాగు విధానాలు అమలు ద్వారా అధిక దిగబడును సాధించవచ్చునని వివరించారు. వ్యవసాయ శాఖ సూచిస్తుంది సాంకేతిక సిఫారసులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ బీసు వెంకటయ్య, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు జి కళ్యాణి, ఆర్ సింహ ప్రసాద్, జి సోమప్ప రైతులు రోషి రెడ్డి,నర్సింహ్మా,ఎడ్ల భగవంత్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**